సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
సోమవారం | 24 | ఫిబ్రవరి | 2025 | పేజీలు : 15



## శివరాత్రి ఉత్సవాలకు ముస్తాబైన కోటగుళ్లు

26 నుండి 28 వరకు కార్యక్రమాలు

26న శివ కళ్యాణ మహోత్సవం,
27న అన్నపూజ
28 స్వామి వారి ఊరేగింపు

భారీ ఏర్పాట్లు చేస్తున్న
కోటగుళ్లు పరిరక్షణ కమిటీ

ముఖ్యఅతిథిగా హాజరుకానున్న
భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర
సత్యనారాయణ రావు



3 లో




## ఏ సర్వే చూసిన
# విజయం బిజెపిదే

- ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓడిపోతామని కాంగ్రెస్ కు తెలిసిపోయింది
- వరి పంట వెయ్యవద్దని కాంగ్రెస్ చెప్పడం విడ్డూరం
- ప్రజల కోసం పోరాడిన బిజెపిని కాదని ఏనాడు ఒక్క ఉద్యమం చేయని కాంగ్రెస్ కు ఓటు వేయడం వల్ల ఏం జరిగిందో ఆలోచించాలి
- ఎండాకాలం రానే లేదు దాదాపు 7 లక్షల ఎకరాల్లో పంట ఎండిపోయింది
- ఫీజు రియంబర్స్మెంట్ అందక కాలేజీ యజమాన్యాలు
- విద్యార్థులు గోసపడుతున్నారు
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

## మహా శివరాత్రి మహోత్సవాలను
# విజయవంతం చేయాలి

జిల్లా లోని అన్ని శాఖల అధికారులు సమన్వయం తో పని చేయాలి

ఆధ్యాత్మిక శోభతో ఘనంగా శివరాత్రి వేడుకలు.... భక్తులకు ఇబ్బందులు లేకుండా అన్నీ ఏర్పాట్లు పూర్తి

రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క

రామప్ప రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న మంత్రి సీతక్క

ములుగు రూరల్, ఫిబ్రవరి 23, ( మేజర్ న్యూస్ సూర్య) : మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని రామప్పలో నిర్వహించే మహాశివ రాత్రి ఉత్సవాలను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో సమర్థవంతంగా నిర్వహించి విజయవంతం చేయాలని పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అధికారులకు సూచించారు. ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం లోని పాలంపేట రామప్ప రామలింగేశ్వర స్వామిని ఆదివారం సీతక్క దర్శించుకున్నారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ ఈ నెల 26 నుండి 28 వరకు మహా శివరాత్రి జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా మిగతా 2లో..





## నిషేధిత మావోయిస్టు పార్టీకి చెందిన 9 మంది సభ్యులు లొంగుబాటు

ప్రశాంత జీవితం గడపాలని నిర్ణయించుకొని
లొంగిపోయిన మావోయిస్టులు
ఓఎస్డీ మహేష్ గీతే ఐపీఎస్

4 లో

## కాపురం శివారులో ఆవును హతమార్చిన పెద్దపులి.?

భయాందోళనలో గ్రామస్తులు
పెద్దపులి ఆనవాళ్ళ కోసం
జల్లెడ పడుతున్న అటవీ శాఖ అధికారులు

2 లో





## శిథిలావస్థలో కాకతీయ కాలం నాటి
# ప్రాచీన దేవాలయం

భవిష్యత్ తరాలకు కళ సంపదను అందించాల్సిన అవసరం ఉంది

దేవాదాయ శాఖ అధికారులు దృష్టి సారించాలి

శివరాత్రి ఉత్సవాలకు చంద్రవెల్లి ఆలయ కమిటీ సన్నద్ధం

7 లో

## నేటీ ప్రజావాణి కార్యక్రమం రద్దు

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



వరంగల్, ఫిబ్రవరి 23, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో (నేడు) సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద నేడోక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పరిపాలన పరమైన కారణాల వల్ల ప్రజావాణి కార్యక్రమం రద్దు చేస్తున్నట్లు ఈ విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలని కలెక్టర్ కోరారు.

## ప్రజావాణి కార్యక్రమం రద్దు

హనుమకొండ, ఫిబ్రవరి 23, మేజర్ న్యూస్ సూర్య: ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో (నేడు) సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజావాణి కార్యక్రమం రద్దు విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలని కోరారు. వచ్చే సోమవారం యథావిధిగా జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు కలెక్టర్ ప్రకటనలో వెల్లడించారు.

## భారీ మెజార్టీతో పులి సర్వోత్తమ్ రెడ్డిని గెలిపించాలి

**బిజెపి ఓబీసీ జిల్లా అధ్యక్షులు బెజ్జంకి పూర్ణ చారి**



పరకాల ,ఫిబ్రవరి 23 బిజెపి బలపరిచిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోత్తంరెడ్డి కి ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి వారి మెజార్టీతో గెలిపించాలని బిజెపి ఓబీసీ జిల్లా అధ్యక్షులు బెజ్జంకి పూర్ణ చారి కోరారు. పులి సర్వోత్తమ్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ పరకాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులి సరోత్తంరెడ్డి ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెంది నవారని, ఉపాధ్యాయ వృత్తిలో 36 సంవత్సరాల అనుభవం ఉందన్నారు. తెలంగాణ ఉద్యమంలో సకల జనుల సమ్మెలో పాల్గొని తెలంగాణ సాధనలో తన వంతు కృషి చేశారని చెప్పారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో వరంగల్ నల్గొండ ఖమ్మం ఉపాధ్యాయ ఎన్నికలలో ఉపాధ్యాయ సమస్యల గూర్చి ముందుండి పోరాడే పులి సరోత్తం రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఇంటింట ప్రచారంలో మేకల రాజు వీరు, మార్త బిక్షపతి, బిజెపి ఓబీసీ నేతలు పాల్గొన్నారు.



# మహా శివరాత్రి మహోత్సవాలను విజయవంతం చేయాలి



మొదటి పేజీ తరువాయి..

జిల్లా అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసిందని, అదనపు బస్సులు, పారిశుద్ధ్యం, పార్కింగ్, రోడ్డు నిర్వహణ, దేవాలయం వద్ద వసతి సౌకర్యం, త్రాగునీటి సరఫరా, హెల్త్ క్యాంప్ ల ఏర్పాటు, ఫైర్ ఇంజన్ సౌకర్యం, హెల్ప్ సెంటర్ ఏర్పాటు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జాతర కు వచ్చే భక్తుల సంఖ్య దృష్ట్యా పటిష్ట భద్రత వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నామని, భక్తులకు ఇబ్బందులు లేకుండా పార్కింగ్ ఏర్పాట్లు భక్తుల కోసం అవసరమైన మేర పందిర్లు ఏర్పాటు చేసినట్టు






తెలిపారు. జాతర సందర్భంగా వచ్చే భక్తులకు త్రాగునీటి ఇబ్బందులు కలగకుండా ఎక్కడికక్కడ చలి వేంద్రాలను, చలువ పందిరిలు ఏర్పాటు లు చేయడం జరుగుతుందన్నారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన రామప్ప కు పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించు కోవాలని మంత్రి కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడా కుల అశోక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## కాపురం శివారులో ఆవును హతమార్చిన పెద్దపులి?


మల్హార్, ఫిబ్రవరి 23 మేజర్ న్యూస్ సూర్య : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ రావు మండల కేంద్రమైన తాడిచెర్ల లోని ఆమ్లెట్ గ్రామమైన కాపురం శివారులో ఆదివారం తెల్లవారుజామున తాడిచెర్ల గ్రామానికి చెందిన పార్వతి రఘుపతి అనే రైతుకు చెందిన ఆవును పెద్దపులి హతమార్చింది. పార్వతి రఘుపతి కి చెందిన సూడి ఆవు శనివారం ఇంటికి రాకపోవడంతో యజమాని ఆవు కోసం కాపురం శివారులో గాలించగ పులి దాడిలో మృతి చెంది ఉన్నట్లు తెలిపారు. అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించడంతో కొయ్యూరు తాడిచెర్ల సెక్షన్ అధికారి లక్ష్మన్, బీట్ అధికారులతో హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని మృతి చెందిన ఆవును పరిశీలించారు. పులి ఆనవాళ్ల కోసం జల్లెడ పడుతున్నారు. పెద్దపులి దాడిలో ఆవు మృతి చెందిందన్న విషయం చుట్టుపక్కల గ్రామాల్లో దావనంలా వ్యాపించడంతో సమీప గ్రామాల ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. ఆవుపై దాడి చేసింది పెద్ద పులే అని ఇప్పటి వరకు అటవీ శాఖ అధికారులు నిర్ధారించలేదు. ఆవు కళేబరాన్ని నిపుణులతో పరిక్షించాక వివరాలు వెల్లడిస్తామని తెలిపారు. సమీప గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. కాగ మండల ప్రజలు మాత్రం మనుషులపై దాడి చేయకముందే పెద్దపులి ని బంధించాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.



# శివరాత్రి ఉత్సవాలకు ముస్తాబైన కోటగుళ్లు



గణపురం రూరల్, ఫిబ్రవరి 23 మేజర్ న్యూస్ సూర్య: కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లు శివరాత్రి మహోత్స వాలకు ముస్తాబైంది. ఈనెల 26 బుధవారం నుండి 28 శుక్రవారం వరకు కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించ నున్నారు. 26న ఉదయం గణపతి పూజతో అర్చకులు గంగాధర్, నాగరా జులు కార్యక్రమాలకు అంకురార్పణ చేయనున్నారు మొదట గణపతి పూజతో పూజలు ప్రారంభం కానున్నాయి. అనంతరం స్వామివారికి రుద్రాభిషేకం మధ్యాహ్నం పట్టు వస్త్రాలతో ప్రత్యేక అలంకరణ, రాత్రి 8 గంటలకు శివ కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించనున్నారు 27 గురువారం ఉదయం స్వామివారికి మహా అన్నపూజ, 28 శుక్రవారం సాయంత్రం స్వామివారి ఊరేగింపు జరగనుంది. శివరాత్రి జాగరణ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో సాంస్కృతిక కార్యక్రమాలు పట్టాభి సీతా రామచంద్రస్వామి ఆలయ శ్రీరామ భజన మండలి ఆధ్వర్యంలో భజన కార్యక్రమం నిర్వహించనున్నారు. శివరాత్రి మహోత్సవాలకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర



సత్యనారాయణ రావు, పద్మ దంపతులు హాజరుకానుండగా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేస్తున్నారు.



## మొగుళ్ల పల్లి ఎంజెపిలో ప్రశాంతంగా ముగిసిన టీజీ గురుకుల సెట్

మొగుళ్ళపల్లి ఫిబ్రవరి 23మేజర్ న్యూస్ (సూర్య ): మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే పాఠశాలలో నాలుగో తరగతి విద్యార్థులకు నిర్వహించిన టీజీ గురుకుల సెట్ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. సెంటర్ కోడ్ 251301 లో మొత్తం 236 మంది విద్యార్థులకు గాను,ముగ్గురు విద్యార్థులు గైర్హాజరు కాగా 233మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. అందులో బాలురు 110, బాలికలు 123మంది పరీక్ష రాశారు. ఎలాంటి అవకతవకలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



మొగుళ్లపల్లి ఫిబ్రవరి 23 మేజర్ న్యూస్ (సూర్య): భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ ఆదివారం పలు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధువ రులను ఆశీర్వదించారు. మండలంలోని వేములపల్లి గ్రామానికి చెందిన పిల్లల మల్లయ్య కూతురు హనుమకొండ ఎర్రగట్టు గుట్ట దగ్గర ఎమ్మెస్సార్ గార్డెన్ లో వివాహం జరగగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని అమ్మ గార్డెన్స్ లో జరిగిన గోనె రాజు కుమార్తె వివాహ వేడుకకు హాజరయ్యారు. రంగాపూర్ గ్రామంలో బలుగూరు నారాయణరావు కుమార్తె వేడుక హాజరై ఆశీర్వాదం తెలియజేశారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు ఆకుతోట కుమారస్వామి, చిట్యాల మార్కెట్ వైస్ చైర్మన్ మహమ్మద్ రఫీ, తక్కలపల్లి రాజు, యా ర అజయ్ రెడ్డి పాల్గొన్నారు.

## నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొన్న ఝాన్సీ రెడ్డి



తొర్రూర్ ఫిబ్రవరి 23 మేజర్ న్యూస్ (సూర్య) : తొర్రూరు పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మొగుళ్ళ అశోక్ కుమార్ గౌడ్, కుమారుడి నిశ్చితార్థం హైదరాబాద్ బేగంపేటలోని ఐటీసీ కాకతీయ గ్రౌండ్ లో, జరగగా ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి హాజరు కావడం జరిగింది. అనంతరం నూతన వధూవరులను, ఆశీర్వదించి, నిండా నూరేళ్లు ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని, ఆమె ఆశీర్వదించి ఆకాంక్షించారు.



## జిల్లా కేంద్రంలో విశ్వ బ్రాహ్మణుల వివాహ పరిచయ వేదిక

భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 23 మేజర్ న్యూస్: విశ్వకర్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆచార్య జయ శంకర్ భూపాలపల్లి జిల్లా విశ్వ బ్రాహ్మణుల వివాహ పరిచయ వేదిక కార్యక్రమం జిల్లా కేంద్రంలోని సంఘమిత్ర కళాశాల లో ఆదివారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విశ్వకర్మ ఫౌండేషన్ అధ్యక్షులు రవీంద్రాచారి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ వివాహ పరిచయ వేదిక లో వివాహయోగ్యులైన వధూవరులు, వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సుమారు 70 మంది వధూ వరులు పాల్గొని వారి వారి పేర్లు నమోదు చేసుకున్నట్లు విశ్వ బ్రహ్మణ వివాహ పరిచయ వేదిక కమిటి సభ్యులు రామగిరి సదానంద చారి తెలిపారు.సమాజంలో మారు తున్న పరిణామాలకు అనుగుణంగా కుటుంబ సమన్వ యాన్ని పెంపొందించేందుకుయువతకు అనుకూ లమైన వివాహ సంబంధాలను ఏర్పరచేందుకు ఈ పరిచయ వేదికను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.రానున్న రోజుల్లో ఇలాంటి కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో విశ్వకర్మ ఫౌండేషన్ సభ్యులు కట్ట రామచంద్ర మూర్తి, బెతోజు భారత్ కుమార్, నవీన్ కుమార్,తిరుమల చారి,కట్ట శంకర మూర్తి, రాజేష్, సాం బమూర్తి ,రమేష్,రవీంద్రా చారి తదితరులు పాల్గొన్నారు.

## పేట లో కేంద్ర హోం శాఖ సహాయక మంత్రి బండి సంజయ్ కుమార్



నర్సంపేట, ఫిబ్రవరి 23, మేజర్ న్యూస్ (సూర్య): భారతీయ జనతా పార్టీ రాష్ట్రా అధికార ప్రతినిధి రాణి రుద్రమదేవి, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి తల్లి శ్రీమతి గోగుల జయశ్రీ ఇటీవల మరణించగా ఆదివారం రోజున నర్సంపేటలోని వారి స్వగృహంలో వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించిన భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కేంద్ర హోంశాఖ సహాయక మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ వారి వెంట వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ ,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయ చందర్ రెడ్డి, రత్నం సతీష్ షా మరియు ఇతర రాష్ట్ర జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# నాలుగు రోజుల్లోనే హత్య కేసును ఛేదించిన భూపాలపల్లి పోలీసులు

**రాజలింగమూర్తి హత్య కేసులో 10 మంది నిందితులుగా గుర్తింపు**

**ఏడుగురిని అరెస్ట్ చేసిన పోలీసులు**

**పరారీలో మరో ముగ్గురు**

**ఏ8 గా మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కొత్త హరిబాబు**

**ఎకరానికి సంబంధించిన భూ తగాద వల్లే హత్య**

**విలేకరుల సమావేశంలోవివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**



భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 23 మేజర్ న్యూస్: సామాజిక కార్యకర్త నాగవెల్లి రాజలింగం హత్య కేసును భూపాలపల్లి పోలీసులు నాలుగు రోజుల్లోనే చేదించారు. జిల్లా కేంద్రానికి చెందిన సామాజిక కార్యకర్త రాజలింగమూర్తి హత్య కేసులో పది మందిపై కేసు నమోదు చేసినట్లు జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఆదివారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు. నాగవెల్లి రాజలింగమూర్తిని హత్య చేసిన ఘటనలో 10మందిపై కేసు నమోదు కాగా, 7 గురు రేణికుంట్ల సంజీవ్, పింగిలి సెమంత్, మోరే కుమార్, కొత్తూరు కిరణ్, రేణికుంట్ల కొమురయ్య, దాసరపు కృష్ణ, రేణికుంట్ల సాంబయ్యను అరెస్టు చేశామని వెల్లడించారు. మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, పుల్ల నరేష్, పుల్ల సురేష్ పరారీలో ఉన్నారని పేర్కొన్నారు. ఈ హత్యకు సహకరించి పరారీలో ఉన్న ముగ్గురిని అరెస్టు చేస్తామని ఎస్పీ తెలిపారు. ఎకరం భూమికి సంబంధించిన విషయంలో తలెత్తిన వివాదంలో నిందితులు రాజలింగమూర్తిని కత్తులు, ఇనుపరాడ్లతో హత్య చేసినట్లు పోలీసులు వెల్లడించారు. నిందితుడు ఏ1 సంజీవ్ కు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న ఎకరం భూమి విషయంలో తగాధ నడుస్తుందని మోసపూరితంగా ఆ భూమి నుండి తన పేరు మీదికి కొంత భాగాన్ని రాజలింగం అక్రమంగా రాయించుకున్నాడని కక్ష పెంచుకొని వారి కుటుంబ సభ్యులు బంధుమిత్రులతో తరచుగా రాజలింగమూర్తిని చంపేస్తానని తన భూమి మనకు దక్కుతుందని చెప్పాడని అందుకోసం సరైన సమయం కోసం వేచి చూస్తున్నానని తన సమీప బంధువులతో చర్చించాడు. ఈ విషయంలో సహకరిస్తే ఆ భూమి నుండి మనందరం పంచుకుందామని ఒప్పందం కుదుర్చుకున్నారు. రాజలింగాన్ని చంపాలన్న తన ప్రణాళికని గతంలో మునిసిపల్ వైస్ చైర్మన్ గా పనిచేసిన కొత్త హరిబాబు దగ్గరికి వెళ్ళి వివరించగా ఆ నా కొడుకును చంపేయరా బేయిల్ ఖర్చులు మిగతావి ఏమైనా ఉన్న నేను చూసుకుంటానని అన్నాడని. లాయర్ సంజీవరెడ్డి చనిపోయాక వీడు నా వెంట పడుతున్నాడు ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర భూమిని నాకు కూడా రాకుండా చేయాలని చూస్తున్నాడని చెప్పాడని ఎస్పి వివరించారు రాజలింగమూర్తిని ఎలాగైనా చంపాలని సుమారురెండు నెలల క్రితం రేణిగుంట్ల సంజీవ్, మోరే కుమారులు ఇద్దరు కలిసి వరంగల్ లోని కాశిబుగ్గ ప్రాంతంలో రెండు కత్తులు ఒక రాడు కొనుగోలు చేసి వాటిని తెచ్చి సంజీవ్ ఇంటిదగ్గర దాచి పెట్టారని.ఈనెల 19 న సంజీవ్ కోర్టుకు పేచీకి వెళ్ళి అక్కడ రాజలింగం మూర్తి కూడా కనబడ్డాడని. ఈరోజు ఎలాగైనా రాజలింగమూర్తిని చంపుదామని వారికి చెప్పాడని ఎస్పీ తెలిపారు. అందుకోసం దాసారపు కృష్ణ నరేష్ లకు రాజలింగమూర్తి కదలికలను గమనించి వెంటవస్తు మాకు సమాచారం ఇవ్వాల్సిందిగా సంజీవ్ వారిని కోరాడని. సంజీవ్, కొత్తూరు కిరణ్, మోరే కుమార్, బబ్లు ఈ నలుగురు ఇంటిదగ్గర దాచిన కత్తులు రాడు తెచ్చి మృతుని ఇంటి సమీపంలో కాపుకాసి రాజలింగ మూర్తిని భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని రెడ్డి కాలనీ క్రాస్ వద్ద సాయంత్రం 6:45 గంటల ప్రాంతంలో అంబేద్కర్ సెంటర్ నుండి కేర్ మెడికల్ షాప్ నుండి మోటార్ సైకిల్ మీద బయలుదేరిన తన ఇంటికి వెళ్తుండగా ఇదే విషయాన్ని దాసరపు కృష్ణ సంజీవ్ కు మిగతా వాళ్ళకు తెలిపారని రాజలింగమూర్తి తన ఇంటికి సమీపంలో చేరి టర్నింగ్ వద్దకు రాగానే ఒకసారిగా బండికి అడ్డం తిరిగి కల్లలో కారం చల్లి అకస్మాత్తుగా దాడి చేసి వారి వెంట తెచ్చుకున్న కత్తులు ఇనుపరాడుతో విచక్షణ రహితంగా దాడి చేసి పొట్ట భాగంలో కత్తులతో పొడిచి తీవ్ర గాయాలతో ఉన్న రాజలింగమూర్తి అక్కడికక్కడే మృతి చెందాడని ఎస్పీ వివరించారు. రాజలింగమూర్తి చనిపోయాడని నిర్ధారించుకొని వెంటనే అక్కడనుండి నలుగురు వచ్చిన మోటార్ సైకిల్ పై పరారు అయ్యారని అన్నారు. ఒకే బైక్ పై 5 ఇంక్లైన్ రోడ్డు ద్వారా పరకాల వైపు పారిపోతూ శ్యామ్ నగర్ స్టేజి వద్ద చేరుకున్నారని, అక్కడ తన సమీప బంధువైన కలువల శ్రీనివాస్ ఆగి ఉండడాన్ని గమనించి తన వద్దకు వెళ్లి తన ఫోన్ స్విచ్ ఆఫ్ అయిందని ఇంటికి కాల్ చేసుకోవాలని శ్రీనివాస్ ఫోన్ తీసుకొని కొత్త హరిబాబుకు కాల్ చేసి అనుకున్న ప్రకారం పని పూర్తి చేశామని డబ్బులు పంపమని అడిగినట్లుగా పోలీస్ విచారణలో వెళ్లడైనట్లు ఎస్పీ వివరించారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఫైవ్ ఇంక్లైన్ చెక్ పోస్ట్ వద్ద సాయంత్రం 6: 30 గంటలకు అందరూ కలుసుకొని డబ్బులు సమకూర్చుకొని పోలీసు వారికి దొరకకుండా పారిపోదామని మాట్లాడుకొనుచుండగా పక్క సమాచారం తో వారందరినీ పట్టుకొని విచారించగా నేరాన్ని అంగీకరించినట్లు పేర్కొన్నారు. నిందితుల నుండి నేరానికి ఉపయోగించిన 2కత్తులు,1 రాడు,7 మొబైల్ లని, 5 ద్విచక్ర వాహనాలను రక్తపు మరకల బట్టలను స్వాధీనం పరుచుకొని నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్పీ తెలిపారు. ఈ కేసును చేదించిన భూపాలపల్లి సిఐ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్ నేతృత్వంలో పోలీస్ బృందాన్ని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ విలేకరుల సమావేశంలో భూపాలపల్లి డిఎస్పి సంపత్ రావు, భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్, గౌడ్ చిట్యాల సిఐ మల్లేష్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, భూపాలపల్లి గణపురం, రేగొండ, టేకుమట్ల ఎస్సులు సాంబమూర్తి, రమేష్, అశోక్, సందీప్, సుధాకర్, రాజు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# నిషేధిత మావోయిస్టు పార్టీకి చెందిన 9 మంది సభ్యులు లొంగుబాటు

ఏటూరునాగారం. ఫిబ్రవరి 23 మేజర్ న్యూస్ సూర్య: నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీకి చెందిన 9 మంది సభ్యులు ఆదివారం రోజున జిల్లా పోలీసులు ఎదుట లొంగిపోయారు. ములుగు జిల్లా పోలీసులు మరియు 39 బి ఎన్.సి. ఆర్. పి ఎఫ్. అధికారులు ఆదివాసుల ప్రజల సంక్షేమం కొరకు నిర్వహిస్తున్న కార్యక్రమాల గురించి మరియు ఆపరేషన్ చేయుత కార్యక్రమాల ద్వారా లొంగిపోయిన మావోయిస్టు పట్ల చూపిస్తున్న ఆదరణ గురించి తెలుసుకొని ఇకపై తాము కూడా కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంతత జీవితం గడపాలని 9 మంది మావోయిస్టులు జిల్లా ఓఎస్డి గీత మహేష్ ఎదుట లొంగిపోయారు. లొంగిపోయిన మావోయిస్టు వివరాలు మడకం ఉంగ, మడకం ఇడ్మి, పోడియం కోన, సోడి జోగి, కుంజం ఐతే, సోడి భుద్ర, కుంజం కోస, పోడియం ఐతే, కొంచెం కోస వీరంతా బీజాపూర్ జిల్లాకు చెందినవారు. ములుగు జిల్లా పోలీసులు గత నెలలుగా చేపట్టిన చేయుత కార్యక్రమాల వల్ల జిల్లా ఎస్పీ శబరిష్ కుటుంబ సభ్యుల తోటి నిర్వహించిన కార్యక్రమంలో పోలీసుల ఎదుట లొంగిపోవడం వల్ల కలిగే ప్రయోజనాలు తద్వారా ప్రభుత్వం ద్వారా కల్పించే పథకాలతో లబ్ధి పొందాలని కుటుంబ సభ్యులతో జీవనం గడపాలని ములుగు జిల్లా పోలీసుల తరపున అందవలసిన అన్ని ప్రతిఫలాలను అందిస్తామని ములుగు జిల్లా



ఓఎస్డి మహేష్ గీతే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం ఏ.ఎస్.పి. శివం ఉపాధ్యాయ, అసిస్టెంట్ కమాండెంట్ సి బై 39 బి ఎన్ సి ఆర్ పి ఎఫ్ సతీష్ కుమార్, సీఐ అనుముల శ్రీనివాస్, మంగపేట ఎస్ ఐ టీవీఆర్ సూరి. ఏటూరునాగారం ఎస్. ఐ.తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఏ సర్వే చూసిన విజయం బిజెపిదే




వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి23 మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణలో వరి పంట వేయొద్దని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పడం సిగ్గుచేటని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. వర్షాలు పుష్కలంగా పడి నదుల్లో నీళ్లున్నా,కాంగ్రెస్ చేతగానితనం వల్ల ఆ నీళ్లు వాడుకోలేకపోయారని మండిపడ్డారు.క్రిష్ణా నీటిని ఏపీకి కట్టబెట్టడంవల్ల దక్షిణ తెలంగాణ,కాళేశ్వరం ప్రాజెక్టును నాశనం చేయడంవల్ల నీళ్లు లేక ఉత్తర తెలంగాణ ఎడారిగా మారుతోందన్నారు.వరి పంట వేయొద్దని చెబుతున్న కాంగ్రెస్ పార్టీ తమకొద్దని రైతులు ముక్త కంఠంతో నినదిస్తున్నారని చెప్పారు. మేధావులైన గ్రాడ్యుయేట్, టీచర్ ఓటర్లంతా ప్రజలు పడుతున్న బాధలను అర్థం చేసుకుని కాంగ్రెస్ కు గుణపాఠం చెప్పాలని కోరారు.ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా అదివారం వరంగల్ లోని బొల్లికుంట వాగ్దేవి ఇంజనీరింగ్ కాలేజీలో ఉపాధ్యాయ ఓటర్లతో బండి సంజయ్ సమావేశమయ్యారు. బిజెపి బలపర్చిన టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి సరోత్తమ్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు గంటా రవి,మాజీ అధ్యక్షురాలు రావు పద్మ,మాజీ ఎమ్మెల్యేలు ధర్మారావు, కొండేటి శ్రీధర్ తదితరుల తో కలిసి హాజరైనారు.ఈ సమావేశంలో బండి సంజయ్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ కు అభ్యర్థులు దొరకక పోటీ నుండి తప్పుకుందన్నారు. కాంగ్రెస్ కు అభ్యర్థులు దొరకక ఓడిపోతామని ముందే తెలిసి ఆగమవడం కాయమని అల్ఫోర్స్ వ్యక్తి ని పోటీలో నిలిపిందని అన్నారు.గతం లో గెలిపించినందుకు రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన ఏలా ఉందో ప్రతి ఒక్కరికి తెలుసని ఓటేసే ముందు టీచర్లు, ఉద్యోగ, పట్టభద్ర ఓటర్లను కోరేదొక్కటే. గ్రాడ్యుయేట్, టీచర్స్, ఎంప్లాయిస్ పక్షాన శాసనమండలిలో గళం విన్పించడంతోపాటు ఆయా సమస్యలపై పోరాడే పార్టీలను మాత్రమే గెలిపించాలని కోరుతున్నా అన్నారు.నల్లగొండ, ఖమ్మం, వరంగల్ టీచర్ అభ్యర్థిగా పోటీ చేసిన బీజేపీ అభ్యర్థి సరోత్తమ్ రెడ్డిని గెలిపించాలని కోరారు.రైతులకు అండగా నిలువలసిన ప్రభుత్వం వరి పంట వేయొద్దని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు చెప్పడం సిగ్గుచేటని అన్నారు.వరి పంట వేయొద్దంటే మరి ఏ పంట వేయాలి..?ఏ పంట వేయాలనే దానిపై ప్రణాళిక ఉందా..?అని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఈసారి పుష్కలంగా వర్షాలు పడ్డా, రెండు పంటలకు నీరివ్వాల్సింది పోయి ,నీళ్లు లేవని చెప్పడమేందని మండిపడ్డారు.నీళ్లు లేవని చెప్పడం కాంగ్రెస్ చేతగానితనమే.క్రిష్ణా నదిలో పుష్కలంగా నీళ్లుంటే అప్పనంగా ఏపీకి కట్టబెట్టిండ్లు.ఆనాడు కేసీఆర్, ఇప్పుడు రేవంత్ రెడ్డి అదే పనిచేస్తున్నరు. కాళేశ్వరం ప్రాజెక్టును 50 శాతం కేసీఆర్ నాశనం చేస్తే మిగిలిన 50 శాతం కాంగ్రెసోళ్లు చేస్తున్నరు. దక్షిణ తెలంగాణ,ఇటు ఉత్తర తెలంగాణ నీళ్ళు లేక ఎడారిగా మారే పరిస్థితులు ఉన్నాయన్నారు.ఇగ విద్యార్థుల విషయానికి వస్తేఫీజు రీయంబర్స్ మెంట్ అందక కాలేజీ యాజమాన్యాలు, విద్యార్థులు గోస పడుతున్నరు.చిన్న చిన్న కాలేజీలు అడుక్కునే పరిస్థితి ఉంది.అప్పులు చేసి విద్యా సంస్థలు నడిపే దుస్తితి వచ్చింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఫీజు రీయంబర్స్ మెంట్ మొత్తాన్ని చెల్లిస్తామని చెప్పిన నాయకులు. అదికారంలోకి రాగానే హామీలకు గాలికొదిలేస్తున్నారు. ప్రజల కోసం కొట్లాడి లాఠీదెబ్బలు తిని ప్రజల కోసం పోరాడిన బీజేపీని కాదని,ఏనాడూ ఒక్క ఉద్యమం కూడా చేయని కాంగ్రెస్ కు ఓటేయడం వల్ల ఏం ఒరిగిందో ప్రజలు ఆలోచించాలి అన్నారు. కాంగ్రెస్ మోసాలతో అల్లాడుతున్న ప్రజల బాధలను, బీజేపీ కార్యకర్తల పోరాటాలను ఒక్కసారి గుర్తు చేసుకోండి. ఆసరా పెన్షన్ల పెంపు లేదు. రైతు భరోసా లేదు. రుణమాఫీ అరకొరే చేశారు. 2 లక్షల ఉద్యోగాల భర్తీ లేదు. టీచర్ల సమస్యలు ఎక్కడికక్కడే ఉన్నయ్. విద్యా వ్యవస్థ అస్తవ్యస్తమైంది.ఆఖరికి ఉద్యోగులు రిటైర్డ్ అయితే బెన్ ఫిట్స్ ఇవ్వకుండా వేధిస్తోంది అని గుర్తుచేశారు.డబ్బులిచ్చే పరిస్థితి లేక ఉద్యోగుల వయోపరిమితిని 65 ఏళ్లు పెంచేందుకు ప్రభుత్వం ప్లాన్ చేస్తోంది అన్నారు. బీజేపీ అభ్యర్థులను గెలిపిస్తే ఆయా సమస్యలపై ముందుండి పోరాడే బాధ్యత మేం తీసుకుంటాం. కాంగ్రెస్ ను మాటలు నమ్మి ఓటేస్తే 14 నెలల పాలనలో మీకు ఏమిచ్చింది? 6 గ్యారంటీలను అమలు చేయలేదు. కొత్త రేషన్ కార్డు లేదు. ఒక్క ఇల్లు ఇయ్యలే. ఒక్క కొత్త పెన్షన్ ఇయ్యలే ఒక్క సమస్యను పరిష్కరించలేని కాంగ్రెస్ వద్దని అన్నారు. నరేంద్రమోదీ నాయకత్వం లొ ప్రధాన ప్రతిపక్ష పార్టీ పాత్ర పోషిస్తు టీచర్ల పక్షాన, ఉద్యోగులు,నిరుద్యోగుల పక్షాన పోరాటాలు చేస్తున్నారు.బీజేపీ మాత్రమే 317 జీవోపై పోరాడితే జైలుకు పంపారు.గ్రూప్ 1 పేపర్ లీకేజీ పై పోరాడుతుంటే హిందీ పేపర్ ను లీక్ చేశానంటూ దొంగ కేసు బనాయించి అర్ధరాత్రి అరెస్ట్ చేసి హన్మకొండ తీసుకొచ్చారు.రేవంత్ కాదు కదా..రాహుల్ గాంధీ వచ్చి ప్రచారం చేసినా ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచే పరిస్థితి లేదు. బీజేపీ విజయం ఖాయమైందని బండి సంజయ్ అన్నారు.








## పుణ్య స్నానమాచరించిన

## దాస్యం దంపతులు

హనుమకొండ, ఫిబ్రవరి 23 ,మేజర్ న్యూస్ సూర్య: మహా కుంభమేళా సందర్భంగా ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని ప్రయాగ్ రాజ్ వద్ద ఉన్న గంగ, యమున, సరస్వతి నదుల త్రివేణి సంగమం వద్ద మాజీ చీఫ్ విప్ ,బీఆర్ఎస్ పార్టీ హనుమ కొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ ఆదివారం సతీసమేతంగా వెళ్లి పుణ్య స్నానమాచరించారు. ప్రత్యేక పూజలు చేశారు.



# గురుకులాల ప్రవేశ పరీక్షల నిర్వహణ ప్రశాంతం

జనగామ అర్బన్, ఫిబ్రవరి 23, మేజర్ న్యూస్ సూర్య: సాంఘిక సంక్షేమ గురుకులాలలో విద్యార్థులు చేరేందుకు నిర్వహించిన ప్రవేశ పరీక్ష ప్రశాంత వాతావరణం లో సజావుగా జరిగినట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. ఆదివారం సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సంబంధిత శాఖ అధికారి విక్రమ్ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ ఆదేశాలతో గురుకులాల ప్రవేశపరీక్ష ను ప్రశాంతంగా నిర్వహించారు.జిల్లాలో గురుకులాలలో ప్రవేశం కొరకు 6,7,8,9 తరగతులలో విద్యార్థుల ఎంపిక కొరకు 9 కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు.గురుకులంలో చేరేందుకు 1865 మంది దరఖాస్తు చేసుకోగాఅందులో 14 మంది దరఖాస్తులు రిజెక్ట్ అయినట్లు, 51మంది విద్యార్థులు గైరుహజరు అయినట్లు పేర్కొన్నారు.విద్యార్థుల ప్రవేశాల కొరకు జనగామ జిల్లాలో 9 కేంద్రాలు ఏర్పాటు చేయగా జనగామ మున్సిపల్ పరిధిలో 3, బచ్చన్నపేట మండలంలో 2, కరుణపురం లో 2 కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. కొడకండ్ల లో 1, జాఫర్ గడ్ లో 1, పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసిన్నట్లు వివరించారు.గురుకులంలో చేరేందుకు ప్రవేశ పరీక్షలకు 1800 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 97శాతం హాజరు నమోదైనట్లు వివరించారు.









## అల్ ఇండియా ఆదివాసీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెండ్ గా కొమురం ప్రభాకర్ ఎన్నిక

ఏటూరునాగారం. ఫిబ్రవరి 23. మేజర్ న్యూస్ సూర్య : గిరిజన భవన్ లో ఆది వారం రోజున జరిగిన సమా వేశంలో ఏ ఐ ఏ ఈ ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కోటే రవి ఎఫ్ ఎస్ ఓ , ములుగు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎన్నిక చేస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. కొము రం ప్రభాకర్ ఐ. టి. డి.ఏ. లోపేసా కో- ఆర్డినేటర్ గా పనిచేస్తూ ఆదివాసీ హక్కుల కొరకు, ఉద్యోగుల సంక్షేమం కొరకు పనిచేస్తున్నందుకు గాను అతనిని కార్యనిర్వాహక అధ్యక్షులు గా ఎన్నుకోవడం జరిగిందని రాష్ట్ర అధ్యక్షులు మరియు జిల్లా అధ్యక్షులు మంకిడి రవి తెలిపారు. కొమురం ప్రభాకర్ మాట్లాడుతూ నామీద నమ్మకంతో నన్ను వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎన్నికొన్నందుకు అందరికి కృతజ్ఞతలు తెలియజేసారు.ఈ కార్యక్రమం లో గౌరవ సలహాదారులు పోదేం క్రిష్ణ ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ ఐలబోయిన వీరయ్య , జిల్లా అధ్యక్షులు మంకిడి రవి, అల్లేమ్ భాస్కర్ కోశాధికారి, సోస్సెల్ మీడియా ఇంచార్జి చందా మహేశ్, తదితరులు పాల్గొన్నారు.



AIAEF - TG

ఆల్ ఇండియా ఆదివాసి ఎంప్లాయీస్ ఫెడరేషన్

నియామక పత్రం

# చావా సినిమాను ఆదరించండి



రైతు రుణ విముక్తి కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు

హనుమకొండ, ఫిబ్రవరి 23, మేజర్ న్యూస్ సూర్య: ఇటీవల విడుదలై సంచలనం సృష్టిస్తున్నటువంటి చావా సినిమాను ఆదరించాలని ఆరే సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విముక్తి కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు అన్నారు. హనుమకొండ లోని తన నివాసంలో ఆరెకుల సంక్షేమ సంఘం ముఖ్య నేతలతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నాగుర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ హిందూ సామ్రాజ్య స్థాపన కోసం, దిక్కులు బిక్కటిల్లెల కష్టపడినటువంటి మహారాజు చత్రపతి శివాజీ మహారాజ్ అని, శివాజీ మహారాజ్ చనిపోయిన తర్వాత మరాఠా సామ్రాజ్యాన్ని ఔరంగాజేబు ఆక్రమించాలని చూశాడని కానీ దానిని ఛత్రపతి శివాజీ మహారాజ్ కొడుకు శంబాజీ మహారాజ్ అడ్డుకున్నాడని అన్నారు. ఎన్ని ప్రయత్నాలు చేసినా మరాఠా సామ్రాజ్యాన్ని ఔరంగాజేబు ఆక్రమించలేదని తెలిపారు. ఎప్పటికైనా మరాఠా సామ్రాజ్యాన్ని ఆక్రమించాలనేటువంటి అక్కసు తో శంబాజీ మహారాజ్ కుటుంబ సభ్యులతో చేతులు కలిపిన ఔరంగాజేబు వారికి వివిధ రకాల ఆశలు చూపి శంబాజీ మహారాజును శత్రు సైన్యం చుట్టుముట్టి,భరించ లేనటువంటి హింసలకు గురి చేశారని అన్నారు. అంత గొప్ప మహారాజు యొక్క చిత్రాన్ని చూసి అందరూ ఆదరించాలని అన్నారు. కార్యక్రమంలో ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ జెండా రాజేష్,రాష్ట్ర నాయకులు కౌడగాని రాంబాబు,రాష్ట్ర విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మోటె చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



# శిథిలావస్థలో కాకతీయ కాలం నాటి ప్రాచీన దేవాలయం

మల్హార్, ఫిబ్రవరి 23 మేజర్ న్యూస్ సూర్య : రాజుల కాలం నాటి సాంస్కృతి సాంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనాలు పురాతరాలయాలు. క్రీస్తు శతాబ్దం 750– 1323  మధ్య కాలంలో నాటి కాకతీయ రాజులు అనేక కట్టడాలు, దేవాలయాలు, కోటలను నిర్మించారు.  కాకతీయుల వైభవాన్ని కళా సంపదకు అద్దం పట్టినట్టుగా చూపిస్తాయి. అయితే కాలక్రమమైన చాలా దేవాలయాలు ఆదరణకు నోచుకోకుండా కాలగర్భంలో కనుమరుగవుతున్నయి. అందులో ఈ చంద్రవెల్లి విశ్వేశ్వర ఆలయం ఒకటని చెప్పవచ్చు. వివరాల్లోకి వెళితే జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండల కేంద్రమైన తాడిచెర్ల – పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి గ్రామాలైన ఇరు జిల్లాల సరిహద్దులోని మానేరు పరివాహక ప్రాంతంలో ఉండే చంద్రవెల్లి (సందరెల్లి) విశ్వేశ్వర శివాలయం గత దశాబ్దాలుగా ఆదరణలేక శిథిలమవుతోంది. భూపాలపల్లి – పెద్దపల్లి రెండు జిల్లాల సరిహద్దులోని మానేరు ఒడ్డున ఉన్న శ్రీ త్రికూట విశ్వేశ్వర ఆలయం వాటిలో ఒకటిగా పూర్వికులు చెపుతున్నారు. కాకతీయుల కట్టడాలు తెలంగాణలోని వివిధ ప్రాంతాలలో ఆనేకంగా ఉన్నాయి. అందులో ప్రధాన మైనటువంటి ఈ






సందరెల్లి దేవాలయం కూడా ఒకటిగా నేటి తరానికి కళ్ల ముందు ఇంకా అలలారుతుంది. కానీ నేడు ఈ ఆలయం కాలక్రమేణా అత్యంత శిథిలమవుతూ గుప్త నిధుల తవ్వకాలు జరిపడంతో అనేక శిల్ప సంపద ధ్వంసం అయ్యి నేడు దయనీయమైన పరిస్థితిలో ఉంది. ఆలయాన్ని పునరుద్ధరించేందుకు నాటి సమైఖ్య ఆంద్రపాలకులు ఎలాంటి చర్యలు చేపట్టక పోగా ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యక కూడా నేటి పాలకులు, దేవాదాయ, పురావస్తు శాఖ అధికారులు సైతం ప్రాచీన ఆలయాల పునరుద్ధరణకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. కాకతీయుల చరిత్రకు ఆనవాళ్లైన కళావైభవాన్ని భవిష్యత్తు సమాజానికి వారసత్వంగా అందజేసేందుకు ప్రస్తుత ప్రభుత్వాలు ఇలాంటి ఆలయాల పునరుద్ధరణకు చర్యలు చేపట్టాలని పలువురు ప్రజలు, భక్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

### శిథిల ఆలయంలోనే శివ పార్వతుల కళ్యాణానికి ఏర్పాట్లు

### వైభవంగా జరుగనున్న శివరాత్రి వేడుకలు

కాకతీయ కాలంలో నిర్మించిన ఈ త్రికూట విశ్వేశ్వర ఆలయంలో గత నాలుగేళ్లుగా శివ పార్వతుల కళ్యాణ మహోత్సవ కార్యక్రమం ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ శివరాత్రి పర్వదినం సందర్భంగా ఈ నెల 26 న బుధవారం ఉదయం 11–45 నిమిషాలకు శివ పార్వతుల కళ్యాణం నిర్వహించటం జరిగుతుందని నిర్వాహకులు చెబుతున్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శివ పార్వతుల కృపకు పాత్రులు కావాలని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు.







## కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో గ్రామ దేవతలకు పూజలు

గణపురం రూరల్, ఫిబ్రవరి 23  మేజర్ న్యూస్ సూర్య : కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శరదృతువు మాఘమాసం, బహుళదశమి ఆదివారం పర్వదినాన్ని పురస్కరించుకుని గ్రామ దేవతలకు పూజలు నిర్వహించారు. ప్రతి నెల నిర్వహించే పూజా కార్యక్రమాల్లో భాగంగా గ్రామ దేవతలకు పంచామృతాలతో అభిషేకం పట్టు వస్త్రాలతో ప్రత్యేక అలంకరణ నిర్వహించారు. గ్రామ దేవతల పూజా కార్యక్రమాలను ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు నిర్వహించారు.



### తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలలో నిర్వహిస్తున్న

# ప్రవేశ పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్

వర్ధన్నపేట.ఫిబ్రవరి23(మేజర్ న్యూస్ సూర్య) ; వర్ధన్నపేట పర్వతగిరి మండలాల్లో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలలో నిర్వహిస్తున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, సాధారణ గురుకులాల్లో ఐదవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి వరకు నిర్వహిస్తున్న ప్రవేశ పరీక్ష కేంద్రాలను ఆదివారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తనిఖీ చేశారు.పరీక్ష నిర్వహణ తీరు, విద్యార్థుల హాజరు వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రశ్న పత్రాల రికార్డులను పరిశీలించారు. కేంద్రాల్లో ఏర్పాటు చేసిన మౌలిక వసతులను పరిశీలించారు. పరీక్షలు పక్కడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పరీక్షల నిర్వహణ తీరుపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు.గురుకులాల్లో ఐదో తరగతి రెగ్యులర్ ప్రవేశాలతో పాటు 6, 7, 8, 9 తరగతుల్లో బ్యాక్లాగ్ సీట్ల భర్తీ కోసం జిల్లాలోని 10 పరీక్ష కేంద్రాల్లో 4200 మంది విద్యార్థులకు గాను 89.97 % మంది విద్యార్థులు హాజరయ్యారని పరీక్షల జిల్లా సమన్వయకర్త అపర్ణ తెలిపారు.అనంతరం పరీక్ష కేంద్రం ప్రాంగణంలో గల తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సందర్శించి 10వ తరగతి విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థులకు వసతి గృహంలో అందుతున్న సౌకర్యాలు, మెనూ ప్రకారం అందుతున్న ఆహారం తదితర వివరాలపై ఆరా తీశారు.ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులను ప్రోత్సహిస్తూ భయం వీడితే ఏదైనా సాధించగలరని, ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకొని, నిర్దిష్ట లక్ష్యాన్ని ఎంచుకొని దానికనుగుణంగా క్రమశిక్షణతో ఇష్టపడి చదివి పదవ తరగతిలో పదికి పది జీపీఏ సాధించాలని ఆకాంక్షించారు.కలెక్టర్ వెంట పర్వతగిరి తాసిల్దార్ వెంకట స్వామి, వైస్ ప్రిన్సిపల్ జోత్స్నా తదితరులు ఉన్నారు.











# టిఆర్ఎస్ కుట్రవల్లే రాజలింగమూర్తి హత్య

## మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్

గణపురం ఫిబ్రవరి 23 మేజర్ న్యూస్ సూర్య: టిఆర్ఎస్ కుట్రవల్లే రాజలింగమూర్తి హత్య జరిగిందని భూపాలపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రేపాక రాజేందర్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన నాగెల్లి రాజలింగమూర్తి హత్య బి ఆర్ ఎస్ పార్టీ కుట్రేనని. నాగేల్లి రాజలింగమూర్తి హత్య భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ముఖ్య అనుచరుడు. భూపాలపల్లి మాజీ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కొత్త హరిబాబుకు సంబంధం ఉందని ఈ హత్యలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి మాజీ మంత్రి హరీష్ రావు మాజీ సీఎం కేసీఆర్ కనుసన్నల్లో హత్య జరిగిందని ఇట్లాంటి హత్యా రాజకీయాలను ప్రోత్సహించడం సరైంది కాదన్నారు ఇది కేవలం కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిని ప్రశ్నించినందుకే హత్య చేయడం జరిగిందని విమర్శించారు హత్యలో ఎంత పెద్ద నాయకులు ఉన్నా . పూర్తిస్థాయి విచారణ జరిపి నేరస్తులను కఠినంగా శిక్షించి రాజలింగమూర్తి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ వైస్ చైర్మన్ దూడపాక శంకర్. గ్రామ కమిటీ అధ్యక్షుడు ఓరుగంటి కృష్ణ గౌడ్. సీనియర్ నాయకులు బోనాల రాజమౌళి మాజీ ఎంపీపీ వడ్లకొండ నారాయణ.మాజీ ఎంపీటీసీ దూదయ్య.మండల అధికార ప్రతినిధి మామిండ్ల



మల్లికార్జున్ గౌడ్ సీనియర్ నాయకులు ఇమ్మడి వెంకటేశ్వర్లు. దూడపాక దుర్గయ్య. మాజీ వార్డ్ మెంబర్ లు గంధం ఉదయాకర్ మోటం రాజేష్ యూత్ నాయకులు దిండు రమేష్. తదితరులు పాల్గొన్నారు.



## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

గీసుగొండ ఫిబ్రవరి 23 మేజర్ న్యూస్ (సూర్య)మండలంలోని బొడ్డు చింతలపల్లి గ్రామానికి చెందిన గంప సమ్మక్క, గీసుగొండకు చెందిన పసుల శశిరేఖ ఇటీవల మృతి చెందారు.ఈ సందర్భంగా మృతుల కుటుంబాలను కాంగ్రెస్ నాయకులు పరమార్శించారు. విషయం తెలుసుకున్న ప్రజా సేవకులు అల్లం బాలకిషోర్ రెడ్డి మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికీ రూ.5వేల చొప్పున పంపిన ఆర్థిక సహాయాన్ని జిల్లా కాంగ్రెస్ నాయకులు వీరగోని రాజ్ కుమార్,మండల నాయకులు మర్రెడ్డి బాధిత కుటుంబాలకు అందచేశారు.ఈ కార్యక్రమంలో దౌడు బాబు,పొగాకు భిక్షపతి,రాగిరి రాజేందర్,జెమిని రాజు,డాక్టర్ నరసింహ స్వామి,దొనికెల రాములు,కేదాసి మోహన్,కేదాసి భాస్కర్,జన్నారపు రాజేష్,జన్నారపు నాగరాజు,కనుకుంట్ల సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి

### మాజీ ఎంపీపీ సమ్మయ్య



కాటారం, ఫిబ్రవరి 23, మేజర్ సూర్య న్యూస్: అల్ఫోర్స్ నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య అన్నారు. ఆదివారం స్థానిక నాయకులతో మండల కేంద్రంలోని ఆదర్శ కాలనీలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సమ్మయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఆల్ఫోర్స్ విద్య సంస్థల అధినేత వూట్కూరి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని పట్టభద్రులను కోరారు.ఈ కార్యక్రమం లో కాటారం మాజీ ఉపసర్పంచ్ నాయని శ్రీనివాస్,మంథని నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీమల సందీప్, కాటారం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీటూరి మహేష్, నాయకులు ఆత్మకూరి కుమార్, సింగిరెడ్డి మధుకర్ రెడ్డి, చిలువేరి రూపేష్,మరుపాక రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి



మల్హార్, ఫిబ్రవరి 23 మేజర్ న్యూస్ సూర్య : ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి ఉట్నూరికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆదివారం మండలంలోని కొయ్యూరు గ్రామంలో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లింగమూర్తి,నాయకులు బొమ్మ మల్లారెడ్డి, బత్తుల రవీందర్, మేకల రవి, మీసాల సంపత్, అట్టెపు సంపత్, తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



కాటారం, ఫిబ్రవరి 23, మేజర్ సూర్య న్యూస్: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2004-05 బ్యాచ్కి చెందిన పదో తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం అంగరంగ వైభవంగా సంక్రాంతి సంబరాలు తలపించే విధంగా జరిగింది. పూర్వ విద్యార్థులంతా ఒకచోట చేరి గత స్మృతులను, జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.

ఒకరునొకరు ఆలింగనం చేసుకుని, ఆప్యాయంగా పలకరించుకున్నారు. తమ స్థితిగతులను ఒకరితో ఒకరు పంచుకున్నారు. పిల్లాపాపలతో కుటుంబ సమేతంగా ఉత్సాహంగా, ఉల్లాసంగా స్కూలు గ్రౌండ్లో కాలం గడిపారు. పదో తరగతి పాసై 20 సంవత్సరాలు గడవడంతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకుని, విద్యార్థులంతా ఇలా కలుసుకోవడం వల్ల స్నేహాలు బలపడతాయని తెలిపారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను విద్యార్థులంతా కలిసి మెమొంటోలతో, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఆనాటి ఉపాధ్యాయులు రాజేశ్వర్ రావు, ఉపాధ్యాయులు జీవన్ రెడ్డి, మధు, జేసుదాసు, రఘు, శ్రీనివాస్, రమేష్,, శరన్ రోజ్ ఉపాధ్యాయులు మాట్లాడుతూ తాము విద్యాబుద్ధులు నేర్పిన చిన్నారులు తమను గుర్తించుకుని ఈ కార్యక్రమానికి ఆహ్వానించి సత్కరించడం మరపురానిదని అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రవి శంకర్ ,మహేష్, మజ్హర్, రాజబాబు, సుధాకర్,కరుణాకర్ ,అశోక్ ,రాజశేఖర్ , నరేష్, వేణు, శ్రీదేవి ,శైలజ, లక్ష్మి ,సుబంద, పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ ఎన్నికలలో దళితులకు ప్రాధాన్యం



గీసుగొండ ఫిబ్రవరి 23 (సూర్య)పరకాల నియోజకవర్గంలో జనరల్ స్థానంలో దళితుడిని నిలబెట్టి గెలిపించిన ఘనత ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిదేనని నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ అన్నారు.ఆదివారం గీసుగొండ మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన పత్రిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.గీసుగొండ మండల యూత్ అధ్యక్షుడు మాట్లాడిన విదానాన్ని ఆయన ఖండించారు.ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో నియోజకవర్గ అధ్యక్షుడిగా, పరకాల,ఆత్మకూర్, దామెర,సంగెం మండలాలతో పాటు ముగ్గురు జిల్లా ప్రధాన కార్యదర్శులను కూడా దళితులకే అవకాశం ఇచ్చి గెలిపించి దళితులపై ప్రేమను చాటుకున్నారని అన్నారు. ఎక్కడ లేని విధంగా పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ లో దాదాపు 90% ఎస్సీ యువకులకే అవకాశం ఇచ్చి దళిత యువకులను రాజకీయంగా ఎదగడానికి సహకారం అందిస్తున్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి కృతజ్ఞతలు తెలుపుతూ దళిత సమాజం మొత్తం ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి కి అండగా ఉండాలని అన్నారు.కావాలనే ఎమ్మెల్యే పై దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన అన్నారు.



## పులి సరోత్తం రెడ్డిని గెలిపించండి

గీసుగొండ ఫిబ్రవరి 23 మేజర్ న్యూస్ (సూర్య) నల్గొండ- వరంగల్- ఖమ్మం ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీగా బిజెపి బలపరిచిన అభ్యర్థి పులి సరోత్తం రెడ్డికి అమూల్యమైన ఓటు మొదటి (1) ప్రాధాన్యత కి వేసి గెలిపించాలని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ గట్టికొప్పుల రాంబాబు కోరారు.కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షురాలు జాలిగాపు ప్రసన్న రాంప్రసాద్ పాల్గొన్నారు.

## బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి కి మద్దతుగా ప్రచారం



మల్హార్, ఫిబ్రవరి 23 మేజర్ న్యూస్ సూర్య : భూపాలపల్లి జిల్లా మల్హార్ రావు మండలంలోని మల్లారం గ్రామంలో ఆదివారం బీజేపీ శ్రేణులు ఆదివారం ఇంటింటికి వెళ్లి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కేంద్రంలో నరేంద్ర మోడీ చేస్తున్న సంక్షేమ పథకాలు, మన తెలంగాణ రాష్ట్రంలో కూడా అందాలంటే తెలంగాణలో భారతీయ జనతా పార్టీ అధికా రంలోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్నమైల్ అంజి రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు బండ శ్రీకాంత్ పటేల్, మండల కన్వీనర్ బొమ్మణ భాస్కర్ రెడ్డి, కో కన్వీనర్ ఆత్మకూరి స్వామి యాదవ్, గంగాధరి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీకి తొత్తులు గా బిఆర్ఎస్ నాయకులు

### ఎమ్మెల్సీ ఎన్నికల్లో మతోన్మాదులకు బిఆర్ఎస్ పరోక్ష మద్దతు
### ప్రజావ్యతిరేక మూట కట్టుకున్న కేసీఆర్ కమ్యూనిస్టులపై అక్కసు
### సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస రావు

హనుమకొండ , ఫిబ్రవరి 23, మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్రంలో బీఆర్ఎస్ నాయకులు బీజేపీకి తొత్తులుగా మారారని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు విమర్శించారు. ఆదివారం హనుమకొండ బాలసముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో జరిగిన పార్టీ జిల్లా సమితి సమావేశానికి తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పోటీ చేయకుండా మతోన్మాదులకు సహకరిస్తున్నదని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులకు పరోక్షంగా సహకరిస్తూ వారి







గెలుపుకు మద్దతునిస్తున్నారని అన్నారు. మరోవైపు ప్రజా వ్యతిరేకను నిండా మూటగట్టుకున్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కాంగ్రెస్ పార్టీకి కమ్యూనిస్టులు సహకరిస్తున్నారని కమ్యూనిస్టులపై అక్కసు వెళ్లగక్కుతున్నారని అన్నారు. నిత్యం ప్రజాసమస్యలపై పోరాడే కమ్యూనిస్టుల గురించి మాట్లాడే నైతిక అర్హత కేసీఆర్ కు లేదన్నారు. దేశంలో సిపిఐ ఆవిర్భావం జరిగి వందేళ్లు పూర్తి అవుతున్న సందర్భంగా గ్రామ గ్రామాన సిపిఐ శతజయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని కోరారు. ఈ క్రమంలో సభ్యత్వ సేకరణ సకాలంలో పూర్తి చేసి మార్చిలోగా గ్రామ గ్రామాన సిపిఐ శాఖా మహాసభలు ఘనంగా నిర్వహించాలని సూచించారు. అలాగే జిల్లా వ్యాప్తంగా శాఖ, మండల మహాసభలు పూర్తి చేసుకుని మే నెలాఖరులోగా జిల్లా పార్టీ మహాసభలు నిర్వహించుకోవాలని అన్నారు. ఈ సమావేశానికి మంచాల రమాదేవి అధ్యక్షత వహించగా జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, నాయకులు కర్రె లక్ష్మణ్, ఉట్కూరి రాములు, మునిగాల బిక్షపతి, బాషబోయిన సంతోష్, జక్కు రాజు గౌడ్, బత్తిని సదానందం, కొట్టెపాక రవి, మెట్టు శ్యామ్ సుందర్ రెడ్డి, రాసమల్ల దీనా, కండె నరసయ్య, కామెర వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# స్వామి రావు పల్లి ఘటనకు జిల్లా న్యాయ సేవా సంస్థ స్పందన



వరంగల్ లీగల్ :ఫిబ్రవరి 23 :మేజర్ న్యూస్ (సూర్య) వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం స్వామి రావు పల్లి కి చెందిన కూచన రాజ్యలక్ష్మి దైన్య స్థితి పట్ల జిల్లా న్యాయ సేవా సంస్థ ఆదివారం స్పందించింది. వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వివి నిర్మల గీతాంబా, సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి సాయి కుమార్ ఆదేశాల మేరకు వరంగల్ చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఆర్ సురేష్ దుగ్గొండి మండలం లోని స్వామిరావుపల్లి లోని రాజ్యలక్ష్మి, బంధువులను ఆదివారం కలిసి పరామర్శించి ధైర్యం చెప్పారు. న్యాయ పరమైన సహాయ, సహకారాలు న్యాయ సేవాధికార సంస్థ ద్వారా అందిస్తామని రాజ్యలక్ష్మి కి తెలిపారు. సంస్థ ద్వారా రాజ్యలక్ష్మికి అవసరమైన వైద్య చికిత్స, బాగోగులను చూసుకునేందుకు వరంగల్ లోని ఏదేని ఆశ్రమంలో చేర్పించే విధంగా సహకరిస్తామని భరోసా ఇచ్చారు. కాగా కూతురు, కొడుకు, భర్త, మృతి చెందడంతో కుచన రాజ్యలక్ష్మి పక్షవాతంతో మంచానికి పరిమితమైన దైన్యస్థితి సంఘటన ఆదివారం వివిధ పత్రికల్లో ప్రచురితమైన విషయం పాఠకులకు విధితమే.

ఈ కార్యక్రమంలో గ్రామస్తులు నరహరి బుచ్చిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ తుమ్మలపల్లి మహేందర్, పి.ఎ.సి.ఎస్. డైరెక్టర్ చిరంజీవి, దాసరి రాజు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రామలింగేశ్వర స్వామి అభివృద్ధికి విరాళం అందజేత

రాయపర్తి,ఫిబ్రవరి 23(మేజర్ న్యూస్ సూర్య):మండల కేంద్రంలోని కొత్త రాయపర్తి లోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని ఆదివారం టిపిసిసి మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి సందర్శించి ఆలయ అభివృద్ధికి 25000 వేల రూపాయలను విరాళంగా ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ సుమారు 300 సంవత్సరాలు చరిత్ర కలిగిన పురాతన శివాలయాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు.ఆలయ అభివృద్ధికి సహకరించడం చాలా సంతోషంగా ఉందని,ఇంకా దాతలు ముందుకు వచ్చి,ఆలయ అభివృద్ధికి కృషి చేయాలనీ కోరారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించే శివ పార్వతుల కళ్యాణ మహోత్సవంలో పాల్గొనాలని ఆయన ను కోరారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బందెల బాలరాజు,మాచర్ల పరమేష్,గాజుల కరుణాకర్, గారె కుమార్,బొమ్మెర మల్లయ్య, గారే సమ్మయ్య, గారే బిక్షపతి,ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





## నూతన వధూవరులను ఆశీర్వదించిన యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కేఆర్ దిలీప్ రాజ్

వర్ధన్నపేట ,23 ఫిబ్రవరి(మేజర్ న్యూస్ సూర్య); నూతన వధూవరులను హనుమకొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కేఆర్ దిలీప్ రాజ్ ఆశీర్వదించారు.ఆదివారం వర్ధన్నపేట మండల కేంద్రంలోని లక్ష్మి గార్డెన్స్ లో నిర్వహించిన కట్ర్యాల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బండారి సతీష్ అర్చన దంపతుల కుమార్తె లక్ష్మి ప్రసన్న,జఫర్ ఘడ్ మండలం ఓగులాపూర్ గ్రామానికి చెందిన మొగులగాని శోభ కుమారస్వామి దంపతుల కుమారుడు సందీప్ ల వివాహ వేడుకకు హనుమకొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కేఆర్ దిలీప్ రాజ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య,ఐనవోలు దేవస్థానం కమిటీ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బిడి రాజిరెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు పత్రి భానుప్రసాద్,రాష్ట్ర మైనారిటీ విభాగం నాయకులు మహ్మద్ చోటు బాయ్,మండల నాయకులు పోశాల వెంకన్న గౌడ్,మాజీ కౌన్సిలర్ తుమ్మల రవీందర్, పులి శ్రీనివాస్,మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కుల్ల యాకాంతం,నాయకులు గజ్జెల సదయ్య,తీగల సునీతా,విలాసారపు వెంకట్, తదితరులు పాల్గొన్నారు.



## అరూరి రమేష్ ను పరామర్శించిన కేంద్ర మంత్రి బండి సంజయ్

వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి23 మేజర్ న్యూస్ (సూర్య): వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ తల్లి అరూరి వెంకటమ్మ ఇటీవల మరణించగా అదివారం కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అరూరి రమేష్ నివాసానికి వెళ్లి పరామర్శించి,తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జల ప్రేమేందర్ రెడ్డి,వరంగల్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు గంట రవికుమార్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెసరు విజయ్ చందర్ రెడ్డి,రావు పద్మ, ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు బన్న ప్రభాకర్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భారీ మెజార్టీతో పులి సరోత్తం రెడ్డిని గెలిపించాలి

### భాజపా మండలాధ్యక్షులు బండి శ్రీనివాస్



రేగొండ,ఫిబ్రవరి 23,మేజర్ న్యూస్ (సూర్య): మండల కేంద్రంతో పాటు రంగయ్య పల్లి, తిరుమలగిరి గ్రామాలలో ఆదివారం భాజపా మండలాధ్యక్షుడు బండి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులతో కలిసి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ భాజపా బలపరిచిన అభ్యర్థి పులి సరోత్తంరెడ్డిని ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించడం జరిగింది.ఈ సందర్భంగా భాజపా మండలాధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ... పులి సరోత్తంరెడ్డి ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందినవారని,ఉపాధ్యాయ వృత్తిలో 36 సంవత్సరాల అనుభవం ఉందన్నారు. అలాగే తెలంగాణ ఉద్యమంలో సకల జనుల సమ్మెలో పాల్గొని తెలంగాణ సాధనలో తన వంతు కృషి చేశారన్నారు.భారత ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో వరంగల్ నల్గొండ ఖమ్మం ఉపాధ్యాయ ఎన్నికలలో ఉపాధ్యాయ సమస్యల గూర్చి ముందుండి పోరాడే పులి సరోత్తం రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని శ్రీనివాస్ కోరారు.ఈ ప్రచార కార్యక్రమంలో వారి వెంట బీజేపీ జిల్లా కార్యదర్శి సుంకరి మనోహర్,జిల్లా నాయకులు కాంతాల నారాయణ రెడ్డి, సరోత్తం రెడ్డి, బీజేవైఎం మండలాధ్యక్షులు దయ్యాల కిరణ్,ఎర్రబాటి శివకృష్ణ,సామల నరేందర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



# యూత్ కాంగ్రెస్ నాయకుడి కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి సీతక్క



కన్నాయిగూడెం, ఫిబ్రవరి 23(మేజర్ న్యూస్ సూర్య ): ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం లోని కంతనపల్లి గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్ వయసు 29 గత కొన్ని రోజుల క్రితం కిడ్నీ సమస్యతో బాధపడుతూ చనిపోయాడు.అతని కుటుంబాన్ని ఆదివారం రోజున తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి నీటి సరఫరా స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు దనసరి అనసూయ సీతక్క పరామర్శించి వారి కుటుంబానికి ఎల్లప్పుడూ తోడుగా ఉంటానని అధైర్యపడొద్దని వారి కుటుంబానికి ధైర్యం చెప్పారు.అనంతరం గ్రామస్తులతో మాట్లాడుతూ త్వరలోనే కంతనపల్లి గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పిస్తానని





మాట ఇవ్వడం జరిగిందిఆపద సాపదలో ఎప్పుడు కూడా అండగా ఉండేది పేదల పార్టీ అయినా కాంగ్రెస్ పార్టీ అని రోడ్లు ఇండ్లు ఇచ్చేది కూడా కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అని అన్నారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి అప్సర్ పాషా,కాంగ్రెస్ పార్టీ మండల ఇన్చార్జి జాడి రాంబాబు,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేగ కళ్యాణి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న,జిల్లా కాంగ్రెస్ నాయకులు గుడ్ల దేవేందర్, జిల్లా మరియు మండల అనుబంధ సంఘాల అధ్యక్షులు నాయకులు యూత్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# నూతన వస్త్రాలంకరణ కార్యక్రమంకు హాజరైన మంత్రి సీతక్క



కన్నాయిగూడెం, ఫిబ్రవరి 23(మేజర్ న్యూస్ సూర్య ): ములుగు జిల్లా కన్నాయిగూడెం మండల కేంద్రంలోని కంతనపల్లి గ్రామంలో ఆదివారం రోజున కాంగ్రెస్ పార్టీ నాయకులు అయిన చింత సుధాకర్ కూతురు సౌమ్య గారి సారీ ఫంక్షన్ కు ముఖ్య అతిథిగా హాజరయ్యి చిన్నారిని ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి నీటి సరఫరా స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి అప్సర్ పాషా,కాంగ్రెస్ పార్టీ మండల ఇన్చార్జి జాడి రాంబాబు,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేగ కళ్యాణి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, జిల్లా కాంగ్రెస్ నాయకులు గుడ్ల దేవేందర్, జిల్లా మరియు మండల అనుబంధ సంఘాల అధ్యక్షులు నాయకులు యూత్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# భార్య పై దాడి చేసిన కేసులో నిందుతుడు అరెస్టు

### అరెస్ట్ చేయబడిన నిందితుడి వివరాలు వెల్లడించిన మట్టెవాడ పోలీసులు




వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి23 మేజర్ న్యూస్ (సూర్య): పోచమ్మ మైదాన్ సమీపంలో వాసవీ కాలనీలో నివాసముంటున్న జన్ను బాబు కూతురు పల్లవి పై తన భర్త దాడి చేసి నా కేసులో నిందితుడు చంద్రశేఖర్ ను మట్టెవాడ పోలీసులు అరెస్టు చేశారు.దాడికి కారకుడు అయిన వ్యక్తి వివరాలు తెలిపిన ప్రకారం కోట చంద్రశేఖర్,తండ్రి పేరు రాజు,వయస్సు 25 సంవత్సరములు,వృత్తి పెయింటింగ్ వర్క్స్,రాడ్ బైండింగ్ వర్క్స్, నివాసము ఎస్సీ కాలనీ,నాగమయ్య గుడి దగ్గర శంభునిపేట వరంగల్.నిందితుడు పదవ తరగతి వరకు చదువుకొని ఆ తరువాత చదువు మానేసి ప్రస్తుతము రాడ్ బైండింగ్ వరక్స్ చేసుకుంటూ జీవిస్తున్నాడు. ఈ క్రమంలో నిందితుడికి వరుసకు మామ అయిన జన్ను బాబు కూతురు అగు పల్లవి పరిచయం కాగా ఇద్దరు ప్రేమించుకొనగా, పెద్దల అంగీకారంతో 2022 ఆగస్టులో వివాహం జరిగింది.అప్పటినుండి నిందితుడు చిన్న చిన్న పనులు చేసుకుంటూ వచ్చిన డబ్బులతో మద్యం తాగుతూ మద్యానికి బానిస అయినాడు.ఈ క్రమంలో నిందితుడు భార్య చాలాసార్లు వారి తల్లిదండ్రులకు, పెద్దమనుషులకు చెప్పి పంచాయతీ పెట్టించగా పెద్దమనుషులు నిందితుణ్ణి మందలించినారు. ఆ తర్వాత కూడా నిందితుడికి అతని భార్యకు తరచూ గొడవలు జరుగుతుండడంతో సఖి సెంటర్లో కూడా వీరికి కౌన్సిలింగ్ చేయడం జరిగింది.తర్వాత నిందితుడికి ఒక అబ్బాయి జన్మించినాడు.అయినా కూడా నిందితుడు తన పద్ధతి మార్చు కోకపోవడంతో నిందితుడి భార్య పల్లవి తన తల్లిదండ్రులతో వాసవి కాలనీ, పోచమ్మ మైదాన్ లో నివసిస్తున్నది.తర్వాత నిందితుడు చాలాసార్లు తన భార్య పల్లవిని సంసారానికి రమ్మనగా రాకపోవడంతో ఆమె మీద కోపం, పగని పెంచుకొని తన దగ్గరికి భార్య రావడం లేదని,వేరే వారితో సన్నిహితంగా ఉండడంతో నా భార్యను ఏ విధంగానైనా చంపాలని నిర్ణయించుకొని పథకం ప్రకారంగా గత నెలలో మిల్స్ కాలనీ ఏరియాలో కత్తులు తయారు చేసే వారి వద్ద మటన్ కోసే కత్తిని 500 రూపాయలకు కొనుగోలు చేసి దానిని కొచ్చేగా నూరించి ఇంట్లో దాచిపెట్టుకొని అదను కోసం చూస్తూ,తేదీ 20.02.2025 రోజున పథకం ప్రకారంగా, కత్తిని బొడ్డు భాగంలో దాచిపెట్టుకొని, మధ్యాహ్నం సుమారు 2 గంటల 45 నిమిషముల ప్రాంతంలో పల్లవి నివసిస్తున్న ఇంటి దగ్గరికి వచ్చి చూడగా, నిందితుడి మామ ఇంటి బయట మనవడికి పాలు త్రాగిస్తుండగా ఇదే అదనుగా భావించి నిందితుడు ఇంట్లోకి వెళ్లి తన వెంట తెచ్చుకున్న కత్తితో భార్య అయిన పల్లవి ముఖముపై విచక్షణారహితంగా దాడి చేసి నరికినాడు. వెంటనే పల్లవి గట్టిగా అరవగా బయట ఉన్న పల్లవి తల్లిదండ్రులు ఇంటిలోకి వచ్చి అడ్డుకునే ప్రయత్నం చేయగా వారిని కూడా చంపాలని నిందితుడు వారి ముఖముపై విచక్షణారహితంగా దాడి చేయడంతో తీవ్ర గాయాలు అయినాయి. ఆ తర్వాత నిందితుడు కాలేశ్వరం పోయినాడు.అదివారం తన ఇంటికి వెళ్ళదామని ములుగు రోడ్డు వద్ద ప్యాసింజర్ ఆటో ఎక్కి కరీమాబాద్ వైపు వెళుతుండగా,పోలీసు వారు పాపయ్యపేట చమన్ దగ్గర వాహనాల తనిఖీ చేస్తున్న క్రమంలో నిందితుడు ఆటో దిగి పారిపోయే ప్రయత్నం చేయగా పట్టుకోవడం జరిగింది.నిందితుడు ఇంటిలో దాచిపెట్టుకున్న కత్తిని స్వాధీనం చేసుకోవడం జరిగింది. నిందితుడిని పట్టుకున్న విధానం:నిందితుడు నేరం చేసి పారిపోయిన రోజు నుండి మటువాడ ఇన్స్పెక్టర్ టి.గోపి నిందితుడుని పట్టుకొనుట కొరకై రెండు బృందాలను ఏర్పాటు చేసి పక్కా సమాచారంతో వాహనాల తనిఖీ చేస్తూ నిందితున్ని పట్టుకోవడం జరిగింది. నిందితుడిని పట్టుకోవడంలో ప్రతిభ కనపరిచిన మటువాడ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ టి.గోపి,సబ్ ఇన్స్పెక్టర్ లు సాంబయ్య,విఠల్ లను, మటువాడ పోలీస్ స్టేషన్ కు సంబంధించిన క్రైమ్ పార్టీ సిబ్బంది పిసి-విజయ్ కాంత్,హెచ్ జి -నాగేశ్వరరావు లను ఎసిపి నందిరాం ,డిసిపి మేడం షేక్ సలీమా,వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా ఐపిఎస్ అభినందిచినారు. ఎసిపి నందిరాం మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న టెక్నాలజీలో ఎవరు తప్పు చేసినా పోలీసుల నుండి తప్పించుకోలేరని నేరం చేసే వారికి,నేరస్తులకు హెచ్చరికలు జారీ చేయడం జరిగింది.

## పరీక్షల నిర్వహణ తీరుపై కలెక్టర్ సత్య శారద పరిశీలన



పర్వతగిరి (ఫిబ్రవరి 23) సూర్య న్యూస్: పర్వతగిరి మండల కేంద్రంలో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ స్కూల్ రెసిడెన్షియల్ ఐదో తరగతి నుండి 9వ తరగతి వరకు ప్రవేశ పరీక్షలు టీజీ సెట్ ఎంట్రెన్స్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద పరీక్షా కేంద్రాలను పరిశీలించారు .ఇట్టి పరీక్షకు 649 విద్యార్థులు పరీక్ష కు హాజరైనారు అని తెలుసుకున్నారు. పరీక్షల నిర్వహణ తీరు తీసుకున్న జాగ్రత్తలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వెంకటస్వామి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## బివి ఏసి ఫంక్షన్ హాల్ ను ప్రారంభించిన ప్రముఖ నేతలు



నెల్లికుదురు ఫిబ్రవరి 23 మేజర్ న్యూస్(సూర్య): మండల కేంద్రంలో మహబూబాబాద్ రోడ్ డి మార్ట్ సమీపంలోప్రముఖ వ్యాపారవేత్త వేముల బాబ్జికి చెందిన బీవీ ఫంక్షన్ హాల్ ను ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్రావు, భారసా జిల్లా అధ్యక్షురాలు మహబూబాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు మాలోతు కవిత,మాజీ ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్, ఫంక్షన్ హాల్ ప్రొప్రైటర్ బాబ్జి తో కలిసిఆదివారంఫంక్షన్ హాల్ ను ప్రారంభించి, సత్యనారాయణస్వామి వ్రతంలో బాబ్జిదంపతులతో కలిసి నేతలు పూజలో పాల్గొన్నారు. అనంతరంఎమ్మెల్సి రవీందర్ రావు మాట్లాడుతూ మండలానికి చుట్టుపక్కల ఉన్న గ్రామాలలోనిప్రజల కుఅవసరమయ్యేలాఅందుబాటులో,అన్ని సౌకర్యాతో ఏసిఫంక్షన్ హాల్ ఏర్పాటు చేసినందుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బారాసమండలపార్టీ అధ్యక్షులు పరిపాటి వెంకటరెడ్డి, మాజీ జెడ్పిటిసి మేకపోతుల శ్రీనివాస్ రెడ్డి,బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి వెన్నకుల శ్రీనివాస్,మాజీ ఎంపిటిసి వెన్నాకుల వాణి,బొంపల్లి వెంకటేశ్వర రావు, యాదగిరి రెడ్డి, పులిరామచంద్రు ,యాకూబ్, తెలంగాణమలిదశ ఉద్యమ కారుడు వీరగాని మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ దేవాలయంలో దర్వాజా ప్రతిష్ఠ పూజలు

గీసుగొండ ఫిబ్రవరి 23 (సూర్య) మండలంలోని రాంపురం గ్రామంలో నిర్మిస్తున్న అభయాంజనేయ స్వామి దేవాలయంలో దర్వాజా.ప్రతిష్ఠాపన పూజలు వైభవంగా నిర్వహించారు. గ్రామస్థులు గణపతి,నవగ్రహా వేదపం డితులు వేణు ఆద్వర్యంలో భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.



## ముత్యాలమ్మ తల్లిని దర్శించుకున్న మాజీ ఎంపీ,మాజీ ఎమ్మెల్యే



ఇనుగుర్తి, ఫిబ్రవరి 23, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండలంలోని చిన్ననాగారం గ్రామంలో ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగ సందర్భంగా మహబూబాబాద్ మాజీ ఎంపీ మాలోత్ కవిత, మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ ఆదివారం ముత్యాలమ్మ తల్లిని దర్శించుకొని వారు ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన గురుకుల ప్రవేశపరీక్ష



భీమదేవరపల్లి, ఫిబ్రవరి 23(మేజర్ న్యూస్ సూర్య):తెలంగాణ గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలల్లో 2025-26 విద్యా సంవత్సరంలో 5 వ తరగతి ప్రవేశం కోసం ఆదివారం నిర్వహించిన అర్హత పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర పీవీ రంగారావు బాలికల గురుకుల పాఠశాల కేంద్రంలో ప్రవేశ పరీక్ష నిర్వహించగా, 99.9 శాతం విద్యార్థులు హాజరయ్యారు. అర్హత పరీక్షకు మొత్తం 130 మందికి గాను 129 మంది హాజరు కాగా, ఒకరు గైర్హాజరైనట్లు కళాశాల ప్రిన్సిపల్, పరీక్ష చీఫ్ సూపరింటెండెంట్ అఫ్రీన్ సుల్తానా తెలిపారు.

### చిన్నారి నిత్య శ్రీ మృతి
### జోగ్యతండా గ్రామంలో విషాదఛాయలు



డోర్నకల్ ఫిబ్రవరి 23: మేజర్ న్యూస్ (సూర్య) కన్నతల్లి తన సుఖం కోసం బిడ్డలను కల తేర్చాలని చూసిన సంఘటన అందరి తెలిసిందే డోర్నకల్ మండలంలోని జోగ్యతండాలో జరిగిన ఘటనలో 20 రోజుల నుంచి చావుబతుకుల మధ్య హైదరాబాద్ నిలోఫర్ హాస్పిటల్ లో పోరాటం చేస్తున్న వరుణ్ తేజ్, నిత్య శ్రీప్రాణాపాయ స్థితిలో నుంచి బయటపడ్డ కుమారుడు వరుణ్ తేజ్ రాత్రి 1గంట సమయంలో కూతురు నిత్య శ్రీ మృతి చెందింది పాప మృతి చెందడంతో జోగ్యతండా గ్రామం కన్నీటి సముద్రంలో మునిగిపోయిందిహైదరాబాద్ పోస్టుమార్టం పూర్తి చేసుకుని స్వగ్రామం జోగ్యతండాకు రానున్న చిన్నారి పార్థివదేహంచిన్నారులని చంపాలని చూసిన కన్నతల్లిపై గ్రామంలో ప్రజలు తిరగబడే అవకాశం..?

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో అగ్రకులాల నోట్లను తిరస్కరించి..ఓట్లను బీసీలకు వేయండి





### రాష్ట్రంలో రెడ్ల పాలన పోవాలంటే..ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీలను గెలుపించాలి
### బీసీ ఎమ్మెల్సీని గెలిపించి..అగ్రకుల ఉపాధ్యాయ సంఘాలకు ఎన్నికల్లో గుణపాఠం నేర్పాలి
### బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్

హసన్పర్తి, ఫిబ్రవరి 23, మేజర్ న్యూస్ (సూర్య). ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో బీసీ అభ్యర్థి సంఘం రెడ్డి సుందర్ రాజ్ యాదవ్ ను బీసీలంతా ఏకమై భారీ మెజార్టీతో గెలిపించాలని, బీసీలను గెలిపించడం ద్వారా రాష్ట్రంలో బీసీల రాజకీయ శకం ప్రారంభమవుతుందని, రాష్ట్ర రాజకీయాలను రేపటి భవిష్యత్ లో బీసీలే శాసించనున్నారని బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వండకొండ వేణుగోపాల్ గౌడ్ అన్నారు. ఆదివారం హన్మకొండ బాలసముద్రంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ఎన్నికల్లో పార్టీలకతీతంగా బీసీ అభ్యర్థి సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్ ను బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలంతా సంఘటితమై గెలిపిస్తే రాష్ట్ర రాజకీయాలలో రెడ్ల రాజకీయాలకు అడ్డుకట్ట వేసి, రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రానికి బీసీ సీఎం కావడం ఖాయమన్నారు. నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొత్తం 26 వేల ఓట్లు ఉంటే కేవలం 2000 ఓట్లు మాత్రమే రెడ్డి సామాజిక వర్గానికి ఉన్నాయని, మిగతా 24 వేల ఓట్లు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల ఓట్లే ఉన్నాయని, ఎన్నికలు ఐదు శాతం లేని రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారు నలుగురు అభ్యర్థులు నిలబడితే 90 శాతం బహుజనులలో బీసీలు ఇద్దరే పోటీలో ఉన్నారని, దీంతో బీసీల ఓటు బీసీలు వేసుకున్న 100 శాతం విజయం సాధించుతారని ఆయన ఆశాభవం వ్యక్తం చేశారు. అల్ ఇండియా బీసీ జేఏసీ చైర్మన్ సాయిని నరేందర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో 5 శాతం ఉన్న రెడ్డి సామాజిక వర్గానికి అన్ని ఉపాధ్యాయ సంఘాలు గెలుపు గుర్రాల పేరుతో రెడ్లకు బి ఫామ్ లు ఇచ్చాయని, బీసీలకు మాత్రం టికెట్లు నిరాకరించి బహుజనులను అవమానించారని, అందుకే ఈ ఎన్నికలలో నల్గొండ, వరంగల్, ఖమ్మం నియోజక వర్గంలో ఓటును ఆయుధంగా చేసుకుని రెడ్ల పాలనకు బహుజనులంతా ఏకమై వారికి చరమగీతం పాడాలంటే ప్రస్తుతం జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీల ఓటు బీసీలకే వేయాలని ఆయన పిలుపునిచ్చారు. గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోనగాని యాదగిరి గౌడ్ మాట్లాడుతూ.. అగ్రకుల అభ్యర్థుల నోట్లను ఉపాధ్యాయ సమాజం తిరస్కరించి బీసీ అభ్యర్థులకు ఓట్లు వేయాలని, తద్వారా బీసీల రాజకీయ అధికారానికి పునాదులు పడి 2028లో తెలంగాణ రాష్ట్రంలో బీసీ రాజ్యం సిద్ధిస్తుందన్నారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దాడి మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ.. ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర చట్ట సభలలో 5 శాతం ఉన్న రెడ్డి సామాజిక వర్గానికి 43 మంది ఎమ్మెల్యేలు ఉన్నారని, 17 మంది పార్లమెంట్ సభ్యులలో 10 ఎంపీలు ఉన్నారని, మళ్లీ తెలంగాణలో రెడ్డి సామాజిక వర్గానికి సంబంధించిన అభ్యర్థులను గెలిపించడం ద్వారా బీసీలు తమకు తామే రాజకీయ సమాధి చేసుకుంటారనే విషయాన్ని బీసీలు గ్రహించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గం నుండి ఉపాధ్యాయ అభ్యర్థిగా బరిలో ఉన్న సుందర్ రాజ్ యాదవ్ గెలుపు ఇప్పటికే ఖాయమైందని, ఇక మెజార్టీనే మిగిలి ఉందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ ఎన్నికలలో బీసీల రాజకీయ చైతన్యాన్ని, ఐక్యతను చూపెట్టి బీసీల తడాఖాను రుచి చూపించాలని ఆయన పిలుపునిచ్చారు. బిసిల గెలుపుతో రాష్ట్ర రాజకీయాల చిత్రపటమే మారిపోనుందని, బీసీల గెలుపు రాజకీయాలకు మలుపు అన్నారు. బీసీలు గెలువడం ద్వారా బీసీల ఆత్మగౌరవం పెరుగుతుందన్నారు. బీసీలలోని ప్రతి ఒక్క వ్యక్తి తాము గెలిచినట్లుగా భావించి అఖండ మెజార్టీతో బీసీ అభ్యర్థులను గెలిపించి ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీల వాదాన్ని నిలబెట్టాలని ఆయన బీసీలకు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రంలో రెడ్ల పాలనకు చరమగీతం పాడాలంటే ఈ ఎమ్మెల్సీ ఎన్నికలే బీసీలు వేదికగా చేసుకోవాలని, ఈ ఎన్నికలలో అగ్రకులాలకు బీసీలు తమ ఓట్లు నిరాకరించడం ద్వారా వారిని ఓడించి, బీసీలను గెలుపించి బీసీలు రాజకీయ అధికారం కైవసం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి, మేర సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తాళ్ల సంపత్ కుమార్, బీసీ సంరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు ఎదునూరి రాజమౌళి, ముదురాజ్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ చందా మల్లయ్య, కుమ్మరి సంఘం హన్మకొండ జిల్లా అధ్యక్షులు కందికొండ వేణుగోపాల్, గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జనగాని శ్రీనివాస్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు వేముల మహేందర్ గౌడ్, బీసీ విద్యార్థి సంఘం కేయూ ఇంచార్జి అరేగంటి నాగరాజు, బీసీ యువజన సంఘం హన్మకొండ జిల్లా అధ్యక్షులు ఏరుకొండ పవన్ కుమార్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు డాక్టర్ ఓడితల రాము, పంజాల మధు, పులి మోహన్, భీమన్న, గణేష్, వినోద్ పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహానికి భూమి పూజ

తరిగొప్పుల ఫిబ్రవరి 23 మేజర్ న్యూస్ సూర్య తరిగొప్పుల మండలం అబ్దుల్ నాగారం గ్రామంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు ఆదివారం రోజున ఉదయం అంబేద్కర్ అసోసియేషన్ అధ్యక్షులు ఖాతా బాలయ్య ఆధ్వర్యంలో దళిత నాయకులు, మరియు గ్రామస్తులు అంబేద్కర్ భవన నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత నాయకులు మాట్లాడుతూ. ఆయన ఆలోచన విధానాలే ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మహిళల అభ్యున్నతికి బంగారు బాటలని అని తెలిపారు. అదేవిధంగా అంబేద్కర్ అమర్‌రహే., జోహర్ అంబేద్కర్.. అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో దళితులు చింతల ఎల్లయ్య, చింతల రమేష్, చింతల బాబు, ఖాతా బాలయ్య, ఖాతా సందీప్, పరుశరాములు, బాల కిష్టయ్య , వెంకన్న, తుర్కపల్లి ఆనందం, విజయ, భోగ శీను, ఉప సర్పంచ్ భాష బోయిన రాజు, మాజీ ఎంపిటిసి తాళ్లపల్లి రాజేశ్వర్, నీల సంపత్, మూలా ఆనందం, మూల రాములు, నీల రాజు అర్జుల సంపత్, మూల రమేశ్ తదితరులు పాల్గొన్నారు.



## దుబ్బ శ్రీను ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్



వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి23 మేజర్ న్యూస్ (సూర్య)ఆర్యవైశ్య మహాసభ వరంగల్ జిల్లా అధ్యక్షులు, బిఆర్ఎస్ నాయకులు దుబ్బ శ్రీనివాస్ ను సంరక్ష ఆసుపత్రి లో చికిత్స పొందుతుండగా ఆసుపత్రి వెళ్లి పరామర్శించి,వారి యోగ క్షేమాలు తెలుసుకొని ధైర్యంగా ఉండాలని మనోధైర్యాన్ని నింపారు.ఈ కార్యక్రమం లో మాజీ మార్కెట్ చైర్మన్ టి. రమేష్ బాబు,మాజీ కార్పొరేటర్ దయసాగర్,జానకి రాములు,అమర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సమస్యలు తెలుసుకొని వెంటనే స్పందించిన మాజీ మంత్రిఎర్రబెల్లి



పాలకుర్తి పిబ్రవరి 23మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండలంలోని శాతపురం గ్రామం గుండా వెళ్లే 4%ా% కాలువలో సాగునీరు రాక చేతికి వచ్చిన పంట నీళ్లు లేక ఎండి పోతుందని అటువైపు వెళుతున్న మాజీ మంత్రిఎర్రబెల్లి దయాకర్ రావుతో రైతులు తమ గోడు వెళ్ళబోసుకోగా వారి సమస్య తెలుసుకొని సంబంధించిన అధికారులతో మాట్లాడి రెండు, మూడు రోజుల్లో నీళ్లు వచ్చేలాగా చూడాలని అధికారులను విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూపాలకుర్తి నియోజకవర్గం ఎండాకాలం కూడా చెరువులు మెత్తడి పడేవాని కాంగ్రెస్ వస్తేనే కష్టాలు తప్పవని అన్నారు, ఇ కెనాల్ ధ్వారా దాదాపు పాలకుర్తి నియోజకవర్గం లో సుమారు 1000 ఎకరాల పైచిలుకు పంట సాగుతుందన్నారు తక్షణమే ప్రభుత్వం స్పందించి నీళ్లు విడుదల చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల బి.ఆర్.యస్ పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్, మాజీ జడ్పీటీసీ పూస్కూరి శ్రీనివాస్ రావు, మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య మరియు రైతులు పాల్గొన్నారు.

## ఎస్ వీ హైస్కూల్ పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం.



కేసముద్రం,ఫిబ్రవరి 23, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండల కేంద్రంలోని శ్రీ వివేకానంద హైస్కూల్ లో 2015-16 ఎస్ఎస్సి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం పాఠశాలలో అపూర్వ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమకు విద్యాబుద్దులు నేర్పిన ఉపాధ్యాయులను శాలువాతో సన్మానించి, పాదాభివందనం చేసి ఆశీర్వాదం పొందారు. పూర్వ విద్యార్థులు తమ మధురస్మృతులను ఒకరితో ఒకరు పంచుకున్నారు.కాగా అకాల మరణం చెందిన తమ బాల్య మిత్రుడు సూర్య కు నివాళులర్పించా రు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ..ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలతో మేము ప్రస్తుతం మంచి స్థానాల్లో ఉన్నామని తెలియజేశారు.కార్యక్రమంలో హాజరైన ఉపాధ్యాయులు మాట్లాడుతూ..2015-16 ఎస్ ఎస్ సీ బ్యాచ్ విద్యార్థులు ఉన్నత స్థాయి కి చేరాలని అభిలషించారు.ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు మహమ్మద్ చాంద్ పాష, మల్లయ్య ,వెంకటేశ్వర్లు, చారీ,మధు,నూర్జహాన్, నరేష్, సుధాకర్,మల్లేశం, నాగరాజు, విద్యార్థులు శిరీష,అంజలి,అనూష, జ్యోతి, మోహన్, సందీప్, రోహిత్, గగన్, మహేందర్, ప్రేమ్, రాకేష్,శ్యామ్ కుమార్, సురేష్, మహేష్, సందీప్,బి.వంశీ,ఎ.వంశీ,ఎన్. వంశీ లు పాల్గొన్నారు.

# సేవా లాల్ సిద్ధాంతాలు ఆదర్శనీయం





## బంజారా సంక్షేమ సంఘం అధ్యక్షుడు బాలాజి నాయక్ సేవాలాల్ జయంతిని పురస్కరించుకొని బైక్ ర్యాలీ

వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి23 మేజర్ న్యూస్ (సూర్య)గోర్ బంజారా సేవాలాల్ సంక్షేమ సంఘం అధ్యక్షులు బాలాజీ నాయక్ ఆధ్వర్యంలో సేవా లాల్ మహారాజ్ జయంతి వారోత్సవాల ను పురస్కరించుకొని వరంగల్ ఓ సిటీ నుండి హన్మకొండ వైపు బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా బాలాజీ నాయక్ మాట్లాడుతూ సంత్ సేవాలాల్ జయంతి ని వరంగల్ లో ఘనంగా నిర్వహించడం సంతోషమ న్నారు.సేవా చేస్తే దానికి ఫలితం ఆశించవద్దని బోదించిన గొప్ప సేవాకుడు సంత్ సేవాలాల్ అన్నారు. బంజారా లకు కాకుండా యావత్తు ప్రపంచానికి సంత్ సేవాలాల్ మహారాజు సిద్ధాంతాలు ఆదార్శనీయం అన్నారు.హింస పాపమని,మత్తు,ధూమ పానం శాపం అని గ్రహించిన వ్యక్తి సేవాలాల్. బంజారా జాతికే కాదు ఈ సమాజానికి సంత్ సేవాలాల్ ఆదార్శమని నిరుపించారు.మహరాజ్ ఆనాడు బంజారా జాతి పరువు ప్రతిష్టల గురించి ముందుగానే ఊహించి అహింస సిద్ధాంతానికి పునాది వేసి ఆచరించి చూపారని అన్నారు. రానున్న రోజుల్లో సంత్ సేవాలాల్ మహారాజు సిద్ధాంతాలు,గొప్ప తనాన్ని అన్ని బంజారా సంఘాలను కలుపుకొని మరింత చాటి చెప్తామని అన్నారు.ఈ బైక్ కార్యక్రమంలో జిల్లాలోని బంజారా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నమ్మి కాంగ్రెస్ పార్టీకి మద్దతిస్తే మమ్ముల్ని నట్టేట్ల ముంచుతారా



పోస్ట్ ఆఫీస్ దగ్గర తెలంగాణ ఉద్యమకారులు.

నర్సింహులపేట ఫిబ్రవరి 23 సూర్య మేజర్ న్యూస్. నమ్మి కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతిస్తే నట్టేట్ల ముంచుతారా. పోస్ట్ ఆఫీస్ దగ్గర తెలంగాణ ఉద్యమకారులు. ఆదివారం మండల కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ దగ్గర తెలంగాణ ఉద్యమకారులు మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎలక్షన్ల ముందు తెలంగాణ ఉద్యమకారులకు నెలకు 25 వేల రూపాయలు పింఛన్లు బస్సు రైల్వే ఫ్రీ పాసులు మరియు 250 గజాలు ఇల్లు కట్టి ఇస్తానని మీరు హామీ ఇచ్చారని వారు అన్నారు. సంవత్సరము మీద నాలుగు నెలలు కావస్తున్న తెలంగాణ ఉద్యమకారులను మీరు మర్చిపోతున్నారు ఇట్టి హామీలను నెరవేస్తావని నిన్ను మేము నమ్మి తెలంగాణ ఉద్యమకారులం మీకు మద్దతు తెలిపినాము మీరు హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ పోస్ట్ ఆఫీస్ లెటర్ల ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర నాయకులు వాసిరెడ్డి నరసింహారెడ్డి, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమ్మడి వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి చల్ల వెంకన్న, మరియు మహబూబా జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఫారం అధ్యక్షులు ముద్దసాని వెంకటేశ్వర్లు, మహబూబాబాద్ జిల్లా కోఆర్డినేటర్ కొండ వెంకన్న, మహబూబాద్ మండల నాయకులు చామకూరి పరమేష్, మండల నాయకులు ఎస్కే ఖలీల్ మరియు శ్రీను, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అభిమానికి ఎమ్మెల్సీ కవిత చేయూత...






## నేడే దంతాలపల్లి మండలం రామానుజాపురం ఎమ్మెల్సీ కవిత రాక స్వయంగా కేసీఆర్ జిరాక్స్ సెంటర్ ను ప్రారంంచనున్న ఎమ్మెల్సీ కవిత

దంతాలపల్లి ఫిబ్రవరి23 (సూర్య న్యూస్) బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను,పార్టీ అధినేత కేసిఆర్ అభిమానులకు ఎప్పుడూ అండగా నిలిచే ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఓ కార్యకర్తకు చేయూతను అందించి మరోసారి తన గొప్పమనసు చాటుకున్నారు. మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం రామానుజాపురం గ్రామానికి చెందిన చిర్రా సతీష్ కుటుంబం 2001లో పార్టీ ఆవిర్భావం నుంచి బీఆర్ఎస్ కార్యకర్త, కెసిఆర్ వీరాభిమాని,చిన్ననాటి నుంచి వినికిడి సమస్య ఉన్న సతీష్ డిగ్రీ పూర్తి చేశారు.అయితే,స్వయం ఉపాధి కోసం జిరాక్స్ మిషన్, లాప్టాప్ ఇప్పిస్తే స్వయం ఉపాధి పొందుతానని ఇటీవల కెసిఆర్ జన్మదినం రోజున ఎమ్మెల్సీ కవితకు సతీష్ మెసేజ్ చేశారు.వెంటనే స్పందించిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆయన స్వయం ఉపాధి కావలసినవి సమకూర్చారు. జిరాక్స్ సెంటర్ ఏర్పాటు చేసుకోవడానికి సహకారం అందించడమే కాకుండా దాన్ని సోమవారం నాడు,రామానుజపురం కు విచ్చేసి స్వయంగా ఎమ్మెల్సీ కవిత,ప్రారంభించబోతున్నారు

### అక్రమ ఇసుక రవాణా ట్రాక్టర్ పట్టివేత
### - దంతాలపల్లి ఎస్సై పిల్లల రాజు



దంతాలపల్లి, ఫిబ్రవరి 23 (సూర్య న్యూస్):దంతాలపల్లి మండల పరిధిలోని పెద్దముప్పారం గ్రామంలో ఇసుక ట్రాక్టర్లు పట్టుకున్నట్లు ఎస్సై పిల్లల రాజు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న గ్రామానికి చెందిన టిఎస్ 26 ఎఫ్ 0440 నెంబర్ గల ట్రాక్టర్ ను పట్టుకుని యజమాని,డ్రైవర్ ఆయన గంగరబోయిన సైదులు పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## నివాళులు అర్పించిన కొండా దంపతులు





వరంగల్ ప్రతినిధి, ఫిబ్రవరి 23, మేజర్ న్యూస్ సూర్య, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు కుటుంబ బంధువు కొండా సరోజిని (సమ్మక్క) మృతి చెందారని తెలియగానే అటవీ,పర్యావరణ, దేవాలయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు వరంగల్ లోని వారి ఇంటికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.
అనంతరం అంతిమయాత్రలో పాల్గొన్నారు.

# మూడనమ్మకాలు,చెడు వ్యసనాలు ప్రమాదకరం





### -పోలీసు జాగృతి కళాబృందంచే
### పెద్దముప్పరం లో అవగాహన
### -దంతాలపల్లి ఎస్సై పిల్లల రాజు

దంతాలపల్లి ఫిబ్రవరి23(సూర్యన్యూస్) మండలం పెద్దముప్పారం గ్రామంలో మహబూబాబాద్ జిల్లా పోలిస్ వారి ఆధ్వర్యంలో గ్రామాలలో శనివారం సాయంత్రం,గ్రామంలో జరుగుతున్న మూఢనమ్మకాలు, చెడు వ్యసనాలు,గుట్కా గేమింగ్ సైబర్ నేరాలు,మరియు బాల్య వివాహాల పై పోలీస్ కళా బృందం చే పాటలు,మ్యాజిక్, నాటికలతో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగింది, ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దంతాలపల్లి ఎస్ఐ పిల్లలరాజు పాల్గొని సమకాలీన అంశాలు అయినా సైబర్ నేరాలు, ఓటిపి ఫ్రాడ్స్, గాంజా, గుట్కా ఇతర నేర అంశాల పై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది,అలాగే సైబర్ నేరం జరిగిందిగా భావించిన వెంటనే 1930 నెంబర్ కి కాల్ చేయాల్సిందిగా చెప్పడం జరిగింది, ఇట్టి కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజలు, పోలీసు కానిస్టేబుల్ గణేష్ శ్యామ్ కానిస్టేబుల్ మరియు పోలీస్ కళాబృందం పాల్గొనడం జరిగింది.

## విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల





దామెర ,ఫిబ్రవరి 23, మేజర్ న్యూస్ సూర్య,ఆత్మకూరు గ్రామంలో శ్రీ మహంకాళి బీరప్ప నందీశ్వర సింహ వాహన పోతురాజు భోగన్న నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవం కన్నుల పండువగ నిర్వహిస్తున్న వేడుకలలో ఆదివారం ముఖ్య అతిథిగా వరంగల్ పట్టణాభివృద్ధి సంస్థ (కుడా) చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి హాజరయ్యారు ప్రతిష్టా కార్యక్రమంలో వేద పండితుల మంత్రోత్సవముల మధ్య భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో ఆలయం వద్ద ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ఈ సందర్భంగా కుడా చైర్మన్ మాట్లాడుతూ గ్రామంలో నూతనంగా శ్రీ మహంకాళి బీరప్ప విగ్రహ ప్రతిష్ట చేయడం శుభ పరిణామం అన్నారు. గ్రామంలో అమ్మవారికి నిత్య పూజలు నిర్వహించడం ద్వారా గ్రామస్తుల తో పాటు పరిసర ప్రాంత గ్రామాల ప్రజలు సుభిక్షంగా ఉంటారన్నారు

## విట్నెస్ ఆఫ్ ట్రూ లైట్ మినిస్ట్రీస్ కార్యాలయం ప్రారంభోత్సవం..

### వ్యవస్థాపక అధ్యక్షులు పిల్లి కుమారస్వామి,పిల్లి సరిత...
### ముఖ్య అతిథిగా పాల్గొని ఆఫీస్ ను ప్రారంభించిన
### రెవరెండ్ గంధం ప్రేమ్ కుమార్...



కేసముద్రం, ఫిబ్రవరి 23, మేజర్ న్యూస్ (సూర్య):కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ లో విట్నెస్ ఆఫ్ ట్రూ లైట్ మినిస్ట్రీస్ కార్యాలయాన్ని ప్రారంభించామని ట్రస్ట్ బాధ్యులు ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ పిల్లి కుమార స్వామి,పిల్లి సరిత తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రెవరెండ్ గంధం ప్రేమ్ కుమార్ చేతుల మీదుగా కార్యాలయం ప్రారంభిం చారు.ఈ సందర్భంగా విట్నెస్ ఆఫ్ ట్రూ లైట్ మినిస్ట్రీస్ వ్యవస్థాపక అధ్యక్షులు పిల్లి కుమారస్వామి మాట్లా డుతూ ట్రస్ట్ వ్యవహారాల కొరకు సమావేశాల కొరకు ఈ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్నామని ,అన్ని వర్గాల ప్రజలకు సేవ చేసే ఉద్దేశంతో ఈ ట్రస్టును నెలకొల్పామని, ట్రస్ట్ ప్రారంభించక ముందు కూడా సొంత ఖర్చులతో అనేకమందికి సేవలం దించామని అన్నారు . ఇతరులకు సేవ చేయడం వలన కలిగే సంతోషం గొప్పది కనుక మా తల్లి తండ్రులు పిల్లి మల్లయ్య – జీవమ్మ గురువుల ఆశీస్సులతో ఈ ట్రస్ట్ ను నెలకొల్పామన్నారు.విట్నెస్ ఆఫ్ ట్రూ లైట్ మినిస్ట్రీస్ ట్రస్ట్‌లి ద్వారా భవిష్యత్తులో ఇంకా అనేకమైన సేవా కార్యక్రమాలు చేయడం కొరకు ప్రణాళిక కలిగి ఉన్నామని తెలియ జేశారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, స్వీట్స్ పంచుకొని సంతోషంగా ఆఫీస్ ను ప్రారంభోత్సవం జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో పాస్టర్ వల్లాల కాశ్మీనాథ్, శారదా, డోలి రాములు,సుగుణ, దాసరి ఏకాంబరం, స్వరూప, సంతోష్,రాము, ప్రశాంత్, సౌజన్య, స్వాతి, సౌందర్య, మాధురి, పావని, ప్రవళిక తదితరులు పాల్గొన్నారు.